# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 223 | శనివారం 04-01-2025 | పేజీలు : 12 | వెల-6







## గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణ

ఖనిజాభివృద్ధితో దేశాభివృద్ధి

### 2030 నాటికి 2 వేల మెగావాట్లే టార్గెట్

క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ పరిశోధనలకు ప్రాధాన్యం

టెక్నాలజీ, శాస్త్రీయ ఆవిష్కరణల్లో రాష్ట్రాన్ని టాప్‌లో నిలుపుతం

నెహ్రూ ఆలోచనలతోనే ఐఐటీల స్థాపన

దేశ ప్రగతిలో వాటిది కీ రోల్

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో పల్లె వెలుగు

తెలంగాణను గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా మారుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 2030 నాటికి 2వేల మెగావాట్ల గ్రీన్ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. దేశంలో ఎన్నో ఖనిజాలు దాగి ఉన్నాయని, వాటిని గుర్తించి దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడేలా ఆస్ట్రేలియాతో ఒప్పందం చేసుకోవడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రంలో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీని రూపొందించడంలో ఈ వర్క్ షాప్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.



## ఏపీ-మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ వాహనాన్ని పరిశీలించిన నారా లోకేష్

అధునాతన సాంకేతికతపై అవగాహన కోసం మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్

స్కూళ్ల వద్దకే వెళ్లి అవగాహన కల్పించేలా వాహనాలకు రూపకల్పన

విద్యార్థులకు భవిష్యత్ సాంకేతికతను వివరించే లక్ష్యంతో కీలక ప్రాజెక్టు

2లో

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ప్రఖ్యాత సాఫ్ట్ వేర్ సంస్థ ఇన్ఫోసిస్ సహకారంతో ఏపీ-మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ ను ఏపీ ప్రభుత్వం మంగళగిరిలో ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తెచ్చింది.

## బ్రిటన్ వెళ్లేందుకు అనుమతి కోరుతూ సీబీఐ కోర్టులో జగన్ పిటిషన్



ఈ నెల 11 నుంచి 15 వరకు జగన్ యూకే పర్యట

కుటుంబ సమేతంగా వెళుతున్నామన్న వైసీపీ అధినేత

అనుమతి ఇవ్వాలంటూ సీబీఐ కోర్టులో పిటిషన్

కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐని ఆదేశించిన న్యాయస్థానం

2లో

## నా కోసం నేనో ఇల్లు కట్టుకోలేదనే విషయం దేశానికి తెలుసు: ప్రధాని మోదీ

గత పదేళ్లలో పేదల కోసం 4 కోట్ల ఇళ్లు కట్టామన్న మోదీ

2లో

మేం అద్దాల మేడలో ఉండటం లేదన్న ప్రధాని

పదేళ్లుగా ఢిల్లీని ఓ విపత్తు చుట్టుకుందన్న ప్రధాని

బీజేపీలోనే అసలైన విపత్తు ఉందన్న కేజ్రీవాల్



## కర్ణాటకలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన ఏపీ మంత్రులు

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

ఎన్నికల వేళ హామీ ఇచ్చిన కూటమి

మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసిన సీఎం చంద్రబాబు

అధ్యయనం నిమిత్తం కర్ణాటకలో పర్యటిస్తున్న ఏపీ మంత్రులు

నేడు కర్ణాటకలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం

వివరాలు 2లో




## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

ఫార్ములా ఈ-రేసింగ్ కేసును దర్యాప్తు చేస్తున్న ఏసీబీ

ఈ నెల 6న ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని ఆదేశం

దాన కిశోర్ నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా దర్యాప్తు చేస్తోన్న ఏసీబీ



మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ-రేసింగ్ కేసును ఏసీబీ దర్యాప్తు చేస్తోంది. ఈ క్రమంలో ఈ నెల 6న ఉదయం పది గంటలకు విచారణకు హాజరు కావాలని ఏసీబీ నోటీసుల్లో పేర్కొంది. అంటే వచ్చే సోమవారం కేటీఆర్ విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది.

వివరాలు 2లో

## ప్రపంచ మార్కెట్ కైవసం చేసుకునే స్థాయికి తెలుగు సినీ పరిశ్రమ చేరడం గర్వకారణం

హైదరాబాదులో ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు

హాజరైన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు

గిడుగు రామ్మూర్తి, రామోజీరావు వంటి పెద్దలను స్మరించుకోవాలని వెల్లడి

వివిధ రంగాల్లో తెలుగువారు బ్రహ్మాండంగా రాణిస్తున్నారని హర్షం



హైదరాబాదులో ఏర్పాటు చేసిన ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు హాజం ˇయ్యారు. ఈ సందరరేగా ఆయన తన ప్రసంగంలో తెలుగు భాష ఔన్నత్యాన్ని, వివిధ రంగాల్లో తెలుగు వ్యక్తుల ఘనతలను కొనియాడారు. తెలుగు భాషాభివృద్ధి కోసం శ్రద్ధ పెట్టిన గిడుగు రామ్మూర్తి పంతులు గారిని, రామోజీరావు వంటి పెద్దల ను ఒక్కసారి స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వీరంతా తెలుగు భాష కోసం ఎంతో కృషి చేశారని అన్నారు.

-మిగతా 2లో

## జేసీ ప్రభాకర్ రెడ్డిపై మంత్రి సత్యకుమార్ ఫైర్

టీడీపీ, బీజేపీల మధ్య చిచ్చు పెట్టిన కొత్త సంవత్సర వేడుకలు

మహిళల కోసం ప్రత్యేకంగా ఈవెంట్ నిర్వహించిన జేసీ ప్రభాకర్ రెడ్డి

ఈవెంట్ కు వెళ్లవద్దన్న హీరోయిన్ మాధవీలత

2లో

మాధవీలత, బీజేపీ నేతలపై మండిపడ్డ జేసీ

వయసుకు తగ్గట్టుగా నడుచుకోవాలని జేసీకి సత్యకుమార్ హితవు



# ఏపీ-మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ వాహనాన్ని పరిశీలించిన లోకేశ్



రాష్ట్రంలోని విద్యార్థులకు భవిష్యత్ సాంకేతికతను వివరించే లక్ష్యంతో ప్రారంభించనున్న ఈ నమూనా వాహనాన్ని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ఉండవల్లి నివాసంలో నేడు పరిశీలించారు. పైలట్ ప్రాజెక్టుగా ఈ వాహనం మంగళగిరిలోని పాఠశాలలకు వెళ్లి పిల్లల్లో అవగాహన కల్పిస్తుంది. ఆ తరువాత రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని స్కూళ్లకు ఇటువంటి వాహనాలను పంపిస్తారు. పరివర్తనాత్మక నైపుణ్య అవకాశాలను విద్యార్థుల వద్దకే తీసుకెళ్లేందుకు ఇన్ఫోసిస్ భాగస్వామ్యం కావడం అభినందనీయమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. డిజిటల్ ఇండియా విజన్, %జుూ+% విజన్ 2030 ( ఎన్విరాన్ మెంటల్, సోషల్ అండ్ గవర్నెన్స్) లక్ష్యాలకు అనుగుణంగా మారుమూల ప్రాంతాలకు ఉచిత డిజిటల్, %ూజువీ% లెర్నింగ్ అవకాశాలను అందించడం మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ లక్ష్యం. ఏపీ స్కిల్ డెవలప్ మెంట్%--%ఇన్ఫోసిస్ సంయుక్త సహకారంతో ఏపీ-మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రారంభిస్తారు. ఎలక్ట్రానిక్స్, రోబోటిక్స్, మైక్రో కంట్రోలర్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగాలపై ల్యాబ్ ఆన్ వీల్స్ ద్వారా విద్యార్థులకు బేసిక్ స్కిల్ అందించడమే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశం.

ఏపీ మేకర్ ల్యాబ్‌లో 90 నిమిషాల వ్యవధిలో ఇంటరాక్టివ్ లెర్నింగ్ సెషన్ ఉంటుంది. తర్వాత విద్యార్థుల ఆసక్తిని బట్టి ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డు ప్లాట్‌ఫామ్ ద్వారా ఉచితంగా వివిధ కోర్సులు నేర్చుకోవడానికి అవకాశం కల్పించి, వరల్డ్ క్లాస్ టెక్నాలజీ సర్టిఫికేషన్ అందజేస్తారు. మొబైల్ ల్యాబ్‌లో ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్ లు, వర్క్‌స్టేషన్‌లు, ప్రయోగాల కోసం కిట్‌లతో సహా అత్యాధునిక మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంటాయి.

ఇందుకోసం ఇన్ఫోసిస్ సంస్థ రూ.5 కోట్లతో ల్యాబ్ తో కూడిన బస్సు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి ఏడాది రూ. 40 లక్షల నిర్వహణ వ్యయాన్ని భరించడమేగాక విద్యార్థులకు కోర్సు కంటెంట్ తో పాటు ట్రైనర్ సపోర్టు అందిస్తుంది. ఇందుకోసం ఇన్ఫోసిస్ సంస్థ ఒక్కో విద్యార్థికి సగటున రూ.1,500 ఖర్చుచేస్తుంది. ఈ కార్యక్రమం కింద ప్రతి మూడు నెలలకు 4,800 మంది విద్యార్థులను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతిరోజూ 20 మంది విద్యార్థులతో కూడిన 4 బ్యాచ్‌లకు అవగాహన కల్పించాలన్నది ప్రధాన లక్ష్యమని ఇన్ఫోసిస్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష?దేవరాయలు, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ జి. గణేశ్ కుమార్, ఇన్ఫోసిస్ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రపంచ మార్కెట్ కైవసం చేసుకునే స్థాయికి తెలుగు సినీ పరిశ్రమ చేరడం గర్వకారణం

"రాజకీయాల్లో నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, జీఎంసీ బాలయోగి, వెంకయ్యనాయుడు... సుప్రీంకోర్టు సీజేగా జస్టిస్ కోకా సుబ్బారావు, జస్టిస్ ఎన్వీ రమణ వంటి తెలుగు వారు తమ పదవుల్లో రాణించారు. ఇవాళ తెలుగు వారు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారు.

క్రీడల్లో కరణం మల్లీశ్వరితో ప్రారంభమైన ప్రస్థానం... పుల్లెల గోపీచంద్, ద్రోణవల్లి హారిక, వీవీఎస్ లక్ష్మణ్, వెంకటపతిరాజు, పీవీ సింధు, పెంటేల హరికృష?, కోనేరు హంపి, మొన్ననే సెంచరీ కొట్టిన నితీశ్ కుమార్ రెడ్డి వరకు ఎంతోమంది తెలుగువారు క్రీడల్లో బ్రహ్మాండంగా రాణిస్తున్నారు. మరోవైపు... మొన్నటివరకు చెన్నైలో ఉన్న తెలుగు చిత్ర పరిశ్రమను హైదరాబాదుకు తీసుకురావాలని మేమంతా ప్రయత్నాలు చేశాం. ఇవాళ తెలుగు ఫిలిం ఇండస్ట్రీని చూస్తే భారతదేశంలోనే నెంబర్ వన్ చిత్ర పరిశ్రమగా తయారైంది. ప్రపంచ మార్కెట్ ను కైవసం చేసుకునే స్థాయికి తెలుగు చిత్ర పరిశ్రమ చేరుకోవడం మనందరికీ గర్వకారణం. కూచిపూడి నృత్యం గురించి చెప్పుకోవాల్సి వస్తే... ఆ కళా రూపం మన సొంతం. ఎన్నో ఏళ్లుగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో భాగంగా ఉన్న బతుకమ్మ కూడా ఇలాంటిదే. పొట్టి శ్రీరాములు సంకల్పం మనలో ఉంది... టంగుటూరి ప్రకాశం పంతులు గుండె ధైర్యం మనలో ఉంది... అల్లూరి సీతారామరాజు పౌరుషం మనలో ఉంది... ఎన్టీఆర్ ఆత్మాభిమానం మనలో ఉంది... పీవీ నరసింహారావు చాణక్యనీతి, తెలివితేటలు మనలో ఉన్నాయి... ఇవన్నీ ఉండగా నా ఆకాంక్ష ఒక్కటే. 2047 నాటికి ప్రపంచంలో నెంబర్ వన్ కమ్యూనిటీ ఏదంటే... దానికి చిరునామాగా తెలుగు జాతి ఉండాలనేదే నా ఆకాంక్ష. అది జరగాలంటే ఒక సంకల్పం ఉండాలి. అందుకోసం కృషి చేయాలి. ఒకప్పుడు హార్డ్ వర్క్ చేసేవారు... కానీ ఇప్పుడు స్మార్ట్ వర్క్ చేయాలి. ఒకప్పుడు కష్టపడి పనిచేయాలని చెప్పేవారు. కానీ ఇప్పుడు టెక్నాలజీ వచ్చింది... స్మార్ట్ గా పనిచేస్తే ఏదైనా సాధ్యమే అని చెబుతున్నా. టెక్నాలజీ వల్ల నష్టాలు ఉన్నాయి, దీని వల్ల మానవ సంబంధాలు కూడా దెబ్బతింటున్నాయని చాలామంది అంటున్నారు. అయితే టెక్నాలజీని సరైన రీతిలో ఉపయోగిస్తే ప్రపంచాన్ని కూడా శాసించే శక్తి వస్తుంది. అదే టెక్నాలజీకి బానిసగా మారి, దుర్వినియోగం చేస్తే పిచ్చి పట్టే పరిస్థితి వస్తుంది! ఇటువంటి పరిస్థితుల్లో ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలను ఏర్పాటు చేయడాన్ని అదృష్టంగా భావిస్తున్నాను.

భగవంతుడు నాకు ఎంత శక్తి ఇస్తాడో అంత శక్తినీ ఉపయోగించి... తెలుగుజాతిని నెంబర్ వన్ చేసేందుకు ఏమేం చేయాలో అవన్నీ చేస్తాను. తెలుగు జాతి అంతా ఒక్కటే... మనకు విభేదాల్లేవు. అన్ని విషయాల్లో తెలుగు వారు సమష్టిగా దూసుకుపోవాలని ఆకాంక్షిస్తున్నాను. ఇలాంటి మహాసభల వల్ల మనలో ఉన్న సంకల్పం పట్ల పునరంకితం అయ్యేందుకు అవకాశం ఏర్పడుతుంది" అని చంద్రబాబు వివరించారు

## ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పం పర్యటన ఖరారు



**విజయవాడ చీఫ్ బ్యూరో జనవరి 3 పల్లె వెలుగు**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 5న కుప్పం వెళ్ళనున్నారు. మరుసటి రోజు నుంచి రెండు రోజుల పాటు (6, 7 తేదీల్లో) ఆయన నియోజకవర్గంలో పర్యటిస్తారు. అధికార యంత్రాంగం ప్రాథమికంగా నిర?యించిన షెడ్యూలు మేరకు..5వతేదీన సాయంత్రం బెంగళూరు నుంచి హెలికాప్టర్లో ద్రావిడ వర్సిటీ ప్రాంగణంలోని హెలిపాడు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా ఆర్అండ్ బీ అతిథి గృహానికి చేరుకొని రాత్రి బస చేస్తారు. మరుసటి రోజు 6న సోమవారం ఉదయం మదర్ డైరీ నిర్మాణానికి, పలు పరిశ్రమల స్థాపన శంకుస్థాపన చేస్తారు.

కుప్పం మండలం నడుమూరు పంచాయతీలో సౌర విద్యుత్తు పథకాన్ని ప్రారంభిస్తారు. మున్సిపాలిటీ పరిధి శీగలపల్లెలో ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలిస్తారు. మధ్యాహ్నం కుప్పం కొత్తపేటలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం.. పట్టణ పరిధి ఇంటిగ్రేటెడ్ భవన సముదాయం, 'కడ' ప్రాజెక్టు కార్యాలయాన్ని సందర్శిస్తారు. మున్సిపాలిటీ పరిధిలో ఉద్యాన వనాలు, కూడళ్ల సుందరీకరణ, సీసీ రహదారులు, అధునాతన వీధి దీపాలు ప్రారంభించి బహిరంగ సభలో పాల్గొంటారు. 7వ తేదీన ఉదయం కుప్పం గ్రామీణ మండలం కంగుంది గ్రామానికి చేరుకుని అక్కడి కోటను సందర్శిస్తారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తారు. కంగుందిలో పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల అనంతరం.. కుప్పం చేరుకొని క్రాక్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. గుడుపల్లె మండలంలోని ద్రావిడ వర్సిటీకి చేరుకొని నూతన భవనాలను ప్రారంభించి, అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తారు. సాయంత్రం హెలికాప్టర్ ద్వారా బెంగళూరుకు వెళతారు.

## ఉద్యోగుల మంచి కోరుకునే ప్రభుత్వం మాది

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**అమరావతి చీఫ్ బ్యూరో జనవరి 3 పల్లె వెలుగు**
ఉద్యోగుల సంక్షేమంతో పాటు వాళ్ల మంచి కోరుకునే ప్రభుత్వం తమదని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఏపీ బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ను శుక్రవారం మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీటే వేస్తుంటారన్నారు. 2014లో రాష్ట్రం విడిపోయి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా ఉద్యోగులకు సీఎం చంద్రబాబునాయుడు 43 శాతం ఫిట్ మెంట్ ఇచ్చారన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ఉద్యోగులకు షెల్టర్ వంటి సౌకర్యాలు కల్పించారన్నారు. తరవాత వచ్చిన జగన్ ఉద్యోగులను అన్ని విధాలా అన్యాయం చేశారన్నారు. 'సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, మీ మంచి కోరుకునే ప్రభుత్వ మాది' అని మంత్రి తెలిపారు. ఎన్నికల్లో గెలిచిన వెంటనే ఒకటో తేదీనే జీతాలు, పెన్షన్లు చెల్లించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్పీఆర్ విఠల్, ఆ సంఘ ప్రతినిధులు పామర్తి ఏసురాజు, ప్రసాద్, శ్రీనివాసరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.ఖ

## గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురండి

**తెలంగాణ పల్లె వెలుగు జనవరి03 :-**
గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురండి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.గురువారం కోహెడ మండల కేంద్రం లక్ష్మి గార్డెన్స్ లో మండల స్థాయి ముఖ్య నేతలు కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గ్రామగ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లాలి.గతంలో బిఆరెస్ ఏం చేసిందని ప్రశ్నించండి..కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఏం చేసింది..ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ పూర్తి చేశాం..సంక్రాంతి కి రైతు భరోసా వస్తుంది ఇప్పటికే 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ అమలు చేస్తున్న గ్రామాల్లో 90 శాతం ప్రజలకు లబ్ధి జరుగుతుంది. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు వస్తాయి ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుంది ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తం ఇళ్ల కేటాయింపులో చాలా పారదర్శకంగా ఉంటుందని ఇందులో ఎవరి జోక్యం ఉండదు అని అన్నారు. సింహారాయ జాతర లోపు రోడ్లు మరమత్తులు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఏడాది కాలంలోనే ఇన్ని కార్యక్రమాలు చేశాం చేసిన పనులన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి. కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీని బలోపేతం చేయాలని అన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గం అంటే గౌరవం పెరిగింది సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. ఇప్పటికే 55 వేల ఉద్యోగాల భర్తీ చేశాం సన్న వడ్లకు 500 బోనస్ ఇచ్చాం కొహెడ మండల నుండి 20,172 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరించాం అందరికీ ధాన్యం డబ్బులు చెల్లించాం.కోహెడ కి కృషి విజ్ఞాన కేంద్రం మంజూరు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారితో టెలిఫోన్ లో ప్రసంగం చెపించిన మంత్రి పొన్నం ప్రభాకర్ఇప్పటికే 30 వేల కోట్ల వ్యవసాయం రైతు సంక్షేమం కోసం కేటాయించమన్న మంత్రి తుమ్మల ఈరోజు కేబినెట్ సబ్ కమిటీ లో రైతు భరోసా పై నిర?యం తీసుకుంటామని అన్నారు.అందరూ ఆదాయం వచ్చే పంటలు వేయాలని సూచించిన తుమ్మల హుస్నాబాద్ , కోహెడ , సైదాపూర్ మార్కెట్ కమిటీ ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వస్తా అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మంద ధర్మయ్య, కర?కంటి మంజులారెడ్డి, ఏఎంసి చైర్ పర్సన్ బోయిని నిర్మల జయరాజ్, సీనియర్ నాయకులు బసవరాజ్ శంకర్, శెట్టి సుధాకర్, భీమిరెడ్డి మల్లారెడ్డి,వై చైర్మన్ భీమిరెడ్డి తిరుపతిరెడ్డి, అన్నాడి జీవన్ రెడ్డి, భీనమేని రాకేష్, కాంతాల శివారెడ్డి, చిలుపోరి సనత్ రెడ్డి, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## కర్ణాటకలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన ఏపీ మంత్రులు

ఏపీలో తాము అధికారంలోకి వస్తే మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పిస్తామని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎన్నికల హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ హామీని నెరవేర్చేందుకు సీఎం చంద్రబాబు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశారు. కరా?టకలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, అధ్యయనం నిమిత్తం ఏపీ మంత్రివర్గ ఉపసంఘం కరా?టకలో పర్యాటిస్తోంది. మంత్రివర్గ ఉపసంఘం సభ్యులైన రాష్ట్ర రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఏపీ హోంమంత్రి అనిత, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి నేడు కరా?టక మంత్రి రామలింగారెడ్డిని, కరా?టక అధికారులను కలిశారు. వారితో సమావేశమై మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమలుపై చర్చించారు. కరా?టకలో పర్యటన సందర్భంగా ఏపీ మంత్రులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఉచిత ప్రయాణంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే సమగ్ర నివేదికను సీఎం చంద్రబాబుకు సమర్పించనున్నారు

## బ్రిటన్ వెళ్లేందుకు అనుమతి కోరుతూ సీబీఐ కోర్టులో జగన్ పిటిషన్

మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ విదేశీ పర్యటనకు వెళ్లేందుకు సీబీఐ కోర్టును అనుమతి కోరారు. జనవరి 11 నుంచి 15 వరకు యూకే పర్యటనకు అనుమతి ఇవ్వాలంటూ జగన్ నేడు సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జగన్ పిటిషన్ ను విచారణకు స్వీకరించిన న్యాయస్థానం... కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐని ఆదేశించింది. సీబీఐ కౌంటర్ తర్వాత వాదనలు వింటామని స్పష్టం చేసింది. కాగా, తాను కుటుంబ సమేతంగా లండన్ వెళ్లాలనుకుంటున్నట్టు జగన్ పిటిషన్ లో పేర్కొన్నారు. జగన్ కుమార్తెలు యూకేలో విద్యాభ్యాసం చేస్తుండడం తెలిసిందే. అక్రమాస్తుల కేసులో జగన్ బెయిల్ పై బయటున్నారు. అందువల్ల, ఆయన విదేశాలకు వెళ్లాలంటే కోర్టు అనుమతి తప్పనిసరి. గత కొన్నేళ్లుగా ఆయన కోర్టు అనుమతితోనే విదేశాలకు వెళుతున్నారు

## నా కోసం నేనో ఇల్లు కట్టుకోలేదనే విషయం దేశానికి తెలుసు: ప్రధాని మోదీ

మోదీ తన కోసం ఇల్లు కట్టుకోలేదన్న విషయం దేశం మొత్తానికి తెలుసని, కానీ గత పదేళ్లలో పేదల కోసం 4 కోట్ల ఇళ్లు నిర్మించి వారి కలలను సాకారం చేశామని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఈరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్మించిన పలు నివాస సముదాయాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తాము నాలుగు కోట్ల మందికి ఇళ్లు కట్టించామని... కానీ తానేమీ అద్దాల మేడలో ఉండటం లేదన్నారు.ఢిల్లీ ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ ప్రభుత్వం లిక్కర్, స్కూల్, పొల్యూషన్ స్కాంలకు పాల్పడిందని విమర్శించారు. బహిరంగంగానే అవినీతికి పాల్పడుతున్నారన్నారు. గత పదేళ్లుగా ఢిల్లీని ఓ విపత్తు చుట్టుముట్టిందని ఆమ్ ఆద్మీ పార్టీని ఉద్దేశించి అన్నారు. ఇప్పుడు ప్రజలు ఆ విపత్తుకు వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధమయ్యారని వ్యాఖ్యానించారు.

**బీజేపీలోనే అసలైన విపత్తు: కేజ్రీవాల్**

అసలైన విపత్తు బీజేపీలోనే ఉందంటూ ప్రధాని మోదీకి మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కౌంటర్ ఇచ్చారు. ఢిల్లీలో విపత్తు లేదని, బీజేపీలోనే ఉందన్నారు. అసలు బీజేపీకి ఢిల్లీలో సీఎం అభ్యర్థి లేరని, ఆ పార్టీకి ఎలాంటి విజన్ లేదని, ఢిల్లీ ఎన్నికలకు సంబంధించి ఆ పార్టీకి అసలు అజెండానే లేదని కేజ్రీవాల్ మూడు పాయింట్లతో విమర్శలు గుప్పించారు. వేల కోట్లతో భవనం నిర్మించుకున్న వ్యక్తి... వేల కోట్లతో విమానంలో తిరిగే వ్యక్తి... లక్షల విలువ చేసే సూట్ ధరించే వ్యక్తి నుంచి అద్దాల మేడ ప్రస్తావన రావడం విడ్డూరంగా ఉందన్నారు.

## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ మున్సిపల్ శాఖ, ఫార్ములా ఈ-ఆపరేషన్స్ లిమిటెడ్ మధ్య జరిగిన ఒప్పందం, అందులో చోటు చేసుకున్న ఉల్లంఘనలపై అధ్యయనం చేస్తోంది. ఈ క్రమంలోనే కేసు ఫిర్యాదుదారు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ నుంచి పలు విడతలుగా సమాచారం సేకరించింది.ఇటీవల దాన కిశోర్ ను ఏడు గంటల పాటు విచారించిన ఏసీబీ పలు వివరాలను తీసుకుంది. దాన కిశోర్ ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తును ముందుకు తీసుకువెళుతోంది. ఈ క్రమంలోనే కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది. ప్రాథమిక దర్యాప్తు క్రమంలో ఎంఏయూడీ నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా, ఒప్పందంలో చోటు చేసుకున్న పలు కీలక ఉల్లంఘనలు ఉన్నట్టు ఏసీబీ భావిస్తోంది. వీటి ఆధారంగా నిందితులను విచారించే అవకాశం కనిపిస్తోంది

## జేసీ ప్రభాకర్ రెడ్డిపై మంత్రి సత్యకుమార్ ఫైర్




తాడిపత్రిలో జేసీ ప్రభాకర్ రెడ్డి నిర్వహించిన కొత్త సంవత్సర వేడుకలు టీడీపీ, బీజేపీల మధ్య చిచ్చు పెట్టాయి. తాడిపత్రి మహిళల కోసం ప్రత్యేక ఈవెంట్ ను జేసీ నిర్వహించారు. అయితే సినీ నటి, బీజేపీ నాయకురాలు మాధవీలత ఈ ఈవెంట్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈవెంట్ కోసం జేసీ పార్క్ వద్దకు మహిళలు వెళ్లవద్దని, అక్కడ దారుణాలు జరుగుతున్నాయని ఆమె వీడియో విడుదల చేశారు. ఈ వ్యాఖ్యలపై జేసీ భగ్గుమన్నారు. మాధవీలత ఒక వ్యభిచారి అని, అలాంటి వాళ్లు కూడా తమ గురించి మాట్లాడతారా? అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ పరిణామాలు చోటు చేసుకున్న తరుణంలో దివాకర్ ట్రావెల్స్ బస్సులు దగ్ధమయ్యాయి. దీని వెనుక బీజేపీ నేతల హస్తం ఉందని జేసీ ఆరోపించారు. బీజేపీ నేతలు హిజ్రాల కంటే తక్కువ అని ఆయన వ్యాఖ్యానించారు. జేసీ వ్యాఖ్యలపై ఏపీ మంత్రి, బీజేపీ నేత సత్యకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జేసీ వ్యాఖ్యలు సరికాదని... ఆయన ఏం మాట్లాడతారో ఆయనకే తెలియదని అన్నారు. జేసీ వ్యాపారాలపై గతంలో ఎన్నో ఆరోపణలు వచ్చాయని చెప్పారు. కూటమిలో భాగమైన బీజేపీపై జేసీ అర్థంలేని వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. వయసుకు తగిన విధంగా నడుచుకోవాలని జేసీకి హితవు పలికారు

# నీటి వనరుల ఆక్రమణలను తొలగించాలి



## జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య

పల్లె వెలుగు ......–జిల్లాలో నీటి వనరుల ఆక్రమణలను తొలగించే చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య ,నీటి వనరులు మరియు చెరువు భూముల జిల్లాస్థాయి పరిరక్షణ కమిటీ సభ్యులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్ లోని కానారేన్స్ హాల్లో నీటి వనరులు మరియు చెరువుల భూముల జిల్లాస్థాయి పరిరక్షణ కమిటీ తో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య సమీక్షా సమావేశం నిర్వహించారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీటి వనరులు మరియు వాటి సమీపంలో ఎలాంటి ఆక్రమణ లు ఉన్నా, వాటిపై సర్వే చేసి పూర్తి వివరాలను ఈనెల 5 వ తారీఖు లోపల సమర్పించాలని కమిటీని ఆదేశించారు. అక్కడ నిర్మాణాలు తాత్కాలికముగా ఉన్నదా? పర్మినెంట్ గా ఉండేలా నిర్మించారా? అన్న విషయాలను సేకరించాలన్నారు. రెవెన్యూ వారు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని పరిశీలించిన విషయాలను ఈనెల 5 వ తారీఖు లోపల రిపోర్ట్స్ ఇవ్వవలసిందిగా ఆదేశించారు.



మున్సిపాలిటీల్లో ఆక్రమణల పై కూడా నివేదిక ఇవ్వాలని జేసీ అధికారులను ఆదేశించారు..నీటి వనరుల సమీపంలో బఫర్ జోన్ గుర్తించి ఆ ప్రాంతాల్లో స్టోన్ ప్లాంటేషన్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇలా చేయడం వల్ల భవిషత్తు లో ఆక్రమణలు జరగకుండా అరికట్టవచ్చునని కమిటీకి తెలియజేశారు. జిల్లాలోని పట్టణ ప్రాంతంలో పరిశీలించే సమయంలో ఆర్డిఓ,తహసిల్దార్లు,మునిసిపల్ కమిషనర్లు, జలవనరుల శాఖ అధికారులు, డీపీఓ సంబంధిత అధికారులందరూ సమన్వయంతో సర్వే నిర్వహించాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, డిపిఓ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## సామాజిక రుగ్మతలకు ఎదురు నిలిచిన ధీర వనితసావిత్రిబాయి పూలే : కెవిపిఎస్



కొత్తపల్లి: జనవరి 3పల్లె వెలుగు సమాజంలోని సామాజిక ఉగ్మతలకు ఎదురు నిలిచి పోరాడిన ధీర వనిత సావిత్రిబాయి పూలే అని ఆమె ఆశయాలను ముందుకు తీసుకు పోవడం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట ( కెవిపిఎస్ )జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంపత్ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. స్వాములు టిబి సూపర్వైజర్ రవికుమార్ బీసీ నాయకులు కన్నా బీసీ సంఘం నాయకుడు కుక్కన్న అన్నారు శుక్రవారం నాడు కొత్తపల్లి ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో కుల వివక్షవ్యతిరేక పోరాట సంఘం ( కెవిపిఎస్ ) ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందరరేగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళు లర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గారికి ఏడు సంవత్సరాల వయసులో జ్యోతిరావు పూలే గారితో బాల్య వివాహం జరిగింది సంఘసంస్కర్త అయిన జ్యోతిరావు పూలే గారు మహిళలకు నిషేధం ఉన్నప్పటికీ తన భార్యకు చదువు నేర్పించి 1847 లో ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారు దేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే గారు అన్నారు సావిత్రిబాయి పూలే గారు 1848లో జ్యోతిరావు పూలే గారితో కలిసి అణిచివేతకు గురవుతున్న బాలికలకు పూణేలో పాఠశాలను ప్రారంభించి మొట్టమొదట 9 మంది బాలికలకు విద్యానందించారు తర్వాత పూనే సతారా అహ్మదా నగర్లలో పాఠశాలలు నెలకొల్పారు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నికరంగా నిలబడి సంఘంలో మహిళలకు చైతన్యాన్ని నింపారు వితంతువులకు పునర్వివాహాలను ప్రోత్సహించారు వితంతు గరిణీలకు బాగోగులు చూడడానికి ఒక గ్ృహాన్ని నెలకొల్పారు 1852లో మహిళల హక్కులను మహిళలకు తెలియజేయడానికి మహిళా సేవా మండల్ ను ఏర్పాటు చేసి మహిళల్లో సామాజిక చైతన్యాన్ని నింపారు 1863లో సంఘం నుంచి బహిష్కరించబడిన తల్లి బిడ్డలను చేరదీసి వారికి శరణాలయాన్ని ఏర్పాటు జ్యోతిరావు పూలే గారి స్థాపించిన సత్యశోధక్ సమాజ్ ని ఆయన మరణానంతరం సావిత్రిబాయి పూలే గారు నడిపారు ఈ రకంగా సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా నిలబడి సంఘంలో ఎన్నో అవమానాలను భరించి పోరాడిన వీర వనిత సావిత్రిబాయి పూలే గారని ఆమె సేవలను ఊరు వాడల విస్త్ృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో వినియోగదారుల రక్షణ మండలి అధ్యక్షులు బొల్లు ప్రసాద్ బాబు యాదవ్ ఎంపీడీవో కార్యాలయం ఏవో కరా?కర్ సలీం వెలుగు సీసీలు రత్నకుమారి మూర్తి జావలి ఏపీవో హరికృష? ఈసీ శ్రీనివాసులు శ్రీనివాస నాయక్ ప్రజా సంఘాల నాయకులు తెలుగు రమణయ్య స్వాములు వరప్రసాద్ పొదుపు మహిళలు పాల్గొన్నారు

## సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు



కర్నూలు పల్లె వెలుగు.. తెలంగాణ రాష్ట్రంలో లాగానే ఆంధ్రప్రదేశ్ లో కూడా సావిత్రీ బాయి పూలే జయంతి ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించేలా ముఖ్యమంత్రితో చర్చిస్తానని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు..నగరంలో ని బీ.సీ భవన్ లో బీ.సీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రీ బాయి పూలే 195వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు..వేడుకల్లో భాగంగా సావిత్రీ బాయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన ఎం.పి అనంతరం కేక్ కట్ చేశారు... ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రీ బాయి పూలే స్త్రీల విద్యాభివ ృద్ధికి క ృషి చేశారన్నారు..నేడు మహిళలు విద్యావంతులుగా ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారంటే అందుకు సావిత్రీ బాయి పూలే గారు చేసిన పోరాటమేనన్నారు.. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి సూార్తిదాయకమన్న ఆయన సావిత్రీ బాయి పూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు క ృషి చేయాలని



కోరారు..ఇక నగరంలోని బిర్లా గేట్ వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం పక్కన సావిత్రీ బాయి పూలే విగ్రహం ఏర్పాటుకు క ృషి చేస్తానని ఎం.పి నాగరాజు హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో బీ.సీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు..

## మానవతా సంస్థ ఆధ్వర్యంలో నేత్రదానం

కర్నూలు పల్లె వెలుగు.. .

.స్థానిక వెంకటరమణ కాలనీ నందు మత్స్య శాఖ మాజీ రీజనల్ డైరెక్టర్ నాగలింగా రెడ్డి పరమపదించారు, వీరి కుమార్తెలు, డాక్టర్ సి హెచ్. లతా గారు రెడియాలజిస్ట్, ఆర్ అండ్ బి డివిజనల్ ఇంజనీర్ సుజాత గారు , కుమారుడు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సిహెచ్. శ్రీనివాస రెడ్డిలకు మానవతా స్వఛ్ఛంద సేవా సంస్థ ప్రోగ్రాం కమిటీ చైర్మన్ గోనూరు యుగంధర్ శెట్టి నేత్ర దానం గురించి వారి కుటుంబ సభ్యులకు వివరించడం జరిగింది. వెంటనే కుటుంబ సభ్యులు అంగీకరించి రెడ్ క్రాస్ సంస్థకు తెలపగా వారు వెంటనే వచ్చేసి రెండు నేత్రాలను తీసుకోవడం జరిగింది. ఐ డొనేషన్ అంటే కన్ను గుడ్డు తీస్తారు అనుకున్నారు, కేవలం తెల్ల పొరను మాత్రమే తీస్తారు, అక్కడికి వచ్చిన వారంతా ఆశ్చర్యపోయారు. ఇలా అయితే మా ఊర్లో మా వీధిలో మేము కూడా వారి కుటుంబ సభ్యులు చెప్పి నేత్రాలను ఇప్పిస్తామని చెప్పడం జరిగింది. మరణించిన వారు నేత్ర దానము చేస్తే ఇద్దరికీ చూపు వస్తుందని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కెజి గోవిందరెడ్డి మాట్లాడుతూ కేవలము మూడు నెలలో నలుగురిచే నేత్రదానము మానవాత వారు చేయించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వఛ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు శోభన్ బాబు, జిల్లా కన్వీనర్ మనోహార్ రెడ్డి , వైస్ ప్రెసిడెంట్ తిరుపతి సాయి, కార్యదర్శి నాగేల్ల హరికిషన్, మెంబర్షిప్ డెవలప్మెంట్ చైర్మన్ పోలేపల్లి శేషయ్య, జగదీష్, ఆనంద్, రాష్ట్ర అవొపా చీఫ్ కన్వీనర్ నాగేశ్వరరావు, ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు



## 4 వ రోజు మహిళా పోలీసు కానిస్టేబుల్ అభ్యర్ధులకు దేహధారుద్య పరీక్షలు.

### కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 148 మంది మహిళా అభ్యర్దులు ఎంపిక.



కర్నూలు పల్లె వెలుగు.. ..... పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన మహిళా అభ్యర్ధులకు కర్నూలు %ూూూ% రెండవ బెటాలియన్ లో 4 వ రోజు దేహదారుద్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.ఈ దేహదారుద్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ రోజు 739 మంది అభ్యర్దులను పిలిచారు. 301 మంది అభ్యర్దులు బయోమెట్రిక్ కు హజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు.అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు.

1600 మీటర్ల పరుగు పరీక్షలో 198 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

100 మీటర్ల పరుగు పరీక్షలో 50 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

లాంగ్ జంప్ లో 146 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 4 వ రోజు 148 మంది మహిళా అభ్యర్దులు అర్హత సాధించారు. ఏదైనా సమస్యల పై , ఇతర కారణాలతో అప్పీలు చేసుకున్న అభ్యర్థులు జనవరి 28 వ తేదీన హాజరు కాగలరని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, హెూంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ క ృష?మోహన్, డిస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, డిపిఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



## మార్కెట్ యార్డ్ చేర్మాన్ యాదవ్లకు కేటాయించాలి...

### టీడీపీని నమ్మి ఉన్నాము
### నెట్టేకల్ టీడీపీ నాయకులు మహేష్ యాదవ్



ఆదోని ప్రతినిది జనవరి..03.పల్లె వెలుగు టీడీపీ పార్టీని నమ్మి గత 35 ఏళ్లుగా టీడీపీ పార్టీ లోనే ఉంటూ అనేక కష్టాలు ఎదుర్కొని పార్టీని నమ్మి ఆదోని నియోజకవర్గంలో ఉన్న యాదవులు అంత టీడీపీకి మద్దతుగా యాదవులు అందరూ సపోర్ట్ గా ఉంటూ ముందుకు సాగుతున్నారు.గతంలో నుండి ఇప్పటి వరకు ఆదోని నియోజకవర్గంలో యాదవులకు ఎలాంటి పదవి ఇవ్వలేదు అని నెట్టేకల్ టీడీపీ యాదవ్ మహేష్ అన్నారు.ఆయన శుక్రవారం ఉదయం విలేకర్ల తో మట్టాడుతు ఈసారి మార్కెట్ యార్డ్ చెర్మన్ గా టీడీపీ నుండి యాదవులకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు...కేవలం ఓట్లు కోసమే యాదవునను వాడుకుంటే రాబోయే రోజుల్లో నాయకులకు తగిన బుద్ధి చొప్పుతాము అని ఆయన అన్నారు...ఇప్పటికైనా యాదవులను గుర్తుంచి తాగిన న్యాయం చేయాల్సిన అవసరం కూటమి నాయకుల పై ఉంది అని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## డోన్ మున్సిపాలిటీ కార్యాలయం లో సావిత్రిబాయి జయంతి

పల్లె వెలుగు డిసెంబర్ 03 భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జన్మదినం సందరరేగా డోన్ మునిసిపల్ ఆఫీస్ నందు మునిసిపల్ కమీషనర్ ప్రసాద్ గౌడ్ మరియు మునిసిపల్ మేనేజర్ ల ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు, ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఉద్యోగులు మరియు సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.



## 80-బన్నూరు గ్రామంలో రీ సర్వే ప్రాజెక్టు ప్రారంభం




**జూపాడుబంగ్లా డిసెంబర్ 3 పల్లె వెలుగు** జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు అడిషనల్ జిల్లా మెజిస్ట్రేట్, నంద్యాల వారి ఉత్తర్వులు మరియు తహశీల్దారు అదేశముల మేరకు 80- బన్నురు గ్రామంలో రీ సర్వే ప్రాజెక్టును ర్యాలీ నిర్వహించి రైతులకు అవగాహనకల్గించడమైనది. 80- బన్నూరు గ్రామ రీ సర్వే కొరకు 2 టీమ్స్ సర్వే కొరకు మరియు ఒక టీం కమ్యునికేషన్ కొరకు ఏర్పాటు చేస్తూ జిల్లా జాయింట్ కలెక్టర్, నంద్యాల వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. టిం -1సుధాకర్, గ్రామ సర్వేయర్అల్లావుద్దీన్ వీఆర్వో రమణ, గ్రామ రెవిన్యూ సహాయకులు టిం -2వసీం అక్రమ్, గ్రామ సర్వేయర్,జూపాడు బంగ్లా -2సాయిబాబావీఆర్వో ,జూపాడు బంగ్లా -2 జూపాడు బంగ్లా -2శిలర్ సాహెబ్, గ్రామరెవిన్యూసహాయకులు

**కమ్యూనికేషన్ టీం**

ఇందిరా, గ్రామ సర్వేయర్ , జూపాడు బంగ్లా -1

చంద్ర శేఖర్ నాయుడు, వీఆర్వో, తరిగోపుల గ్రామం

ఈ ర్యాలీలో మండల సర్వేయర్ డి అతీఫ్, రీ సర్వే జరిగే విధానం గురించి రైతులకు వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగన్న, వీఆర్వోలు, సర్వేర్లు, వీఆర్ఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల ఏర్పాట్లను పగడ్బందీగా పూర్తి చెయ్యాలి :జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు



**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 3 పల్లె వెలుగు**

శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు అధ్యక్షతన, సానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు సంయుక్తంగా శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి 61వ జాతర మహోత్సవ ఏర్పాట్లపై వివిధ శాఖ అధికారులతో కన్వర్జెన్సీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జనవరి 13 నుండి ఫిబ్రవరి 14 వరకు నిర్వహించే భీమవరం శ్రీ మావుళ్ళమ్మ జాతర మహోత్సవాలలో భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. పోలీస్ శాఖ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలన్నారు. షిఫ్టులు వారీగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, అలాగే త్రాగునీరు, టాయిలెట్స్ ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ కు సూచించారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున లడ్డు, పులిహోర ప్రసాదాలకు లోటు లేకుండా తయారీకి అదనపు సిబ్బందిని నియమించాలని దేవస్థాన అధికారులకు సూచించారు. క్యూలైన్ల నిర్వహణకు పటిష్టమైన బార్ కేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా జనరేటర్ల ఏర్పాటు, షార్ట్ సర్క్యూట్ అవకుండా వైరింగ్ ను తనిఖీచేయాలని విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు. ప్రసాదాలు, ఆహార పదార్థాల నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని జిల్లా ఆహార భద్రత అధికారికి సూచించారు. అగ్ని ప్రమాద నిరోధకాల ఏర్పాట్లను ఆలయం లోపల, వెలుపల చేయడంతో పాటు, అగ్నిమాపక యంత్రాన్ని జాతర పూర్తి అయ్యేవరకు దేవస్థానము వద్దే అందుబాటులో ఉంచాలని సూచించారు. జాతర కమిటీ అధ్యక్షులు, సభ్యులు భక్తులకు మంచి దర్శనం అందేలా సహాయ, సహకారాలను అందించాలని కోరారు.

భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ భీమవరం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధిగాంచినారన్నారు. గత 60 సంవత్సరాలుగా శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి జాతరను నీరుల్లి, కూరగాయల వర్తక సంఘం ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తేనే జాతర మహోత్సవాలను విజయవంతం చేయడం జరుగుతుందన్నారు. భక్తులందరికీ మంచి దర్శనం కల్పించేందుకు, అంతరాలయంలో విఐపిలకు ప్రత్యేక పూజలు పేరిట సామాన్య భక్తులకు అసౌకర్యం కలిగించకుండా అందరికీ ఒకే విధమైన దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జనవరి 13, 14, 15 తేదీల్లో ఇతర రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు వస్తారని ఇందుకు తగిన ఏర్పాట్లను పూర్తి చేయాలని తెలిపారు. భక్తుల రద్దీని నియంత్రణకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, లోపలకి వెళ్లడానికి, వెలుపలకి రావడానికి మార్గాలను ముందుగానే ప్లాన్ చేసుకోవాలని సూచించారు. రాష్ట్రం మొత్తంలో సంక్రాంతి సంబరాలకు భీమవరం పేరుగాంచిందని, ఆయా తేదీల్లో భక్తుల రద్దీ పెరుగుతుందని, వాహనాల పార్కింగ్ కూడా ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన ఊహించని నష్టం జరిగే అవకాశం ఉందని, దీనిని నిరోధించేందుకు విద్యుత్ శాఖ ముందస్తు తనిఖీలు చేసి సిద్ధంగా ఉండాలన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవాలయానికి వచ్చే మార్గాల్లోని రోడ్ల మరమ్మత్తులను త్వరితన పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు తెలిపారు. అలాగే తాత్కాలిక మొబైల్ టాయిలెట్స్ ను పొట్టి శ్రీరాములు విగ్రహం వెనుక భాగంలో ఉన్న ప్రదేశంలో ఏర్పాటు చేయాలని సూచించారు. జాతర రోజుల్లో పారిశుధ్యనికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి నిరంతరం పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు తెలిపారు. ఫిబ్రవరి 14 అన్న సమారాధన రోజున ఎక్కువ కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రతి ఒక్క భక్తునికి అన్న ప్రసాదం అందేలా కమిటీ సభ్యులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.

అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వి.భీమారావు మాట్లాడుతూ గత సంవత్సరం ఉత్సవాల్లో లోటుపాట్లను సమీక్షించుకొని అన్న సమారాధన జరిగే రోజున ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. గత సంవత్సరం ఒకే సమయంలో వేలాదిమంది రావడంతో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడిందని, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పరిస్థితిని చక్కదిద్దకపోతే ఊహించని ప్రమాదం జరిగేదని ఈ సందరరేగా గుర్తు చేశారు. భక్తులకు ఇబ్బందులేని విధంగా సేవా కార్యక్రమాలకు స్వఛరేద సంస్థలను ఎక్కువ నియమించాలని తెలిపారు. నెల రోజులు పాటు జరిగే జాతర మహోత్సవాల్లో కొన్ని ప్రత్యేక రోజులు, ముహూర్త సమయంలో ఒక్కసారే ఎక్కువమంది అమ్మవారిని దర్శించుకోవడానికి రావడం జరుగుతుందని, ఆయా తేదీలను ముందుగానే గుర్తించి ప్రత్యేక ఏర్పాట్లను చేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అక్కడనుండి అన్ని విధాల రక్షణ చర్యను పర్యవేక్షిస్తామన్నారు. టీం వర్క్ తో పనిచేసి ఉత్సవాల నిర్వహణలో మంచి పేరు తేవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమరావు, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఇ.సుబ్బారావు, ఆలయ ఈవో మరియు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మినగేష్, భీమవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నాగరాజు, మున్సిపల్ కమిషనర్ కె .రామచంద్రారెడ్డి, ఈ పి డి సి ఎల్ ఎస్.ఇ ఎ.రఘునాథ్ బాబు, రోడ్డు భవనాలు శాఖ ఎస్.ఈ పి.వి రామరాజు, ఆహార భద్రత తనిఖీ శాఖాధికారి డా.శ్రీధర్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాస్, సహాయ జిల్లా అగ్నిమాపక దళ అధికారి సి.హెచ్.సూర్య ప్రకాశ రావు, జిల్లా టూరిజం అధికారి వెంకట అప్పారావు, ఎస్ బి సి.ఐ వి.పుల్లారావు, డి పి ఎమ్ ఓ డా.ధనలక్ష్మి, తహసిల్దార్ రావి రాంబాబు, మావుళ్ళమ్మ టెంపుల్ ప్రధాన అర్చకులు

ఎం.మల్లికార్జున శర్మ, నీరుల్లి, కూరగాయలు, పండ్లు వర్తక సంఘం సభ్యులు మరియు శ్రీ మావుళ్ళమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షులు టి.ఏడుకొండలు, ఆర్.గోవిందరావు, కమిటీ సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



## రెవెన్యూ సదస్సులో రైతాంగ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసిన రైతుసంఘం.

### అంబాపురం రెవెన్యూ సదస్సులో గ్రామ రైతుల సనస్యలపై తహసీల్దార్ కు వినతిపత్రం.




**బేతంచెర్ల జనవరి, 3 పల్లె వెలుగు** . బేతంచెర్ల మండలంలోని, అంబాపురం గ్రామంలో శుక్రవారం నాడు గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది.బేతంచెర్ల మండల తహసీల్దార్ ప్రకాష్ బాబుకు,ఎపి.రైతుసంఘం బేతంచెర్ల మండల కార్యదర్శి పి. రామ మోహన్, రైతాంగ సమస్యలపై, గ్రామ రైతులతో కలిసి, రైతాంగ సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు.ఈ విషయాలు అంబాపురం గ్రామ సర్పంచ్ కె. శ్రీనివాసులు యాదవ్ కు కూడా తెలిపారు.అంబాపురం విఆర్ఓకు, గ్రామ సమస్యలను తెలియజేయాలని రోజుల వారీగా ఎదురు చూసినా అందుబాటులోకి రావటం లేదని,ఈ రెవెన్యూ సదస్సుకు హాజరైన అధికారులకు తెలిపారు.గతంలో రైతులు వారి సమస్యలపై గ్రామసభలలో,సమగ్ర భూరీసర్వే సభ లలో అనేక సార్లు అర్జీలు అధికారులకు అందజేయడం జరిగిందని, ఇప్పటికైనా రైతుల సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని తహసీల్దార్ ప్రకాష్ బాబు మరియు అధికారులను, రైతులు, ప్రజలు కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు అనీల్, పి.వెంకట్రాముడు, దాదా బాష, వి. సురేష్, మహేంద్ర ఎల్లాడి తదితరులు పాల్గొన్నారు.

## మహానంది మోడల్ స్కూల్ ను అభినందించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి



**మహానంది జనవరి 3 పల్లె వెలుగు** జీవ వైవిధ్యం పేరిట పోటీపడిన ప్రాజెక్టుకు ఇటీవల జాతీయ అవార్డ్ సాధించిన మహానంది మండలం తిమ్మాపురం మోడల్ స్కూల్ బ ృందాన్ని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా,జిల్లా విద్యశాఖాధికారి జనార్దన్ రెడ్డి అభినందించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణరావు తెలిపారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గైడ్ టీచర్ శైలజ,ఉపాధ్యాయురాలు మోనిక మరియు విద్యార్థి బ ృందానికి వారు శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని,తద్వారా తిమ్మాపురం మోడల్ స్కూల్ ను అత్యున్నత శిఖరాలను చేర్చాలని ఆకాంక్షించారు.

## పట్టణ ప్రణాళిక విభాగం ప్రజా సమస్యల పరిష్కారానికే ఓపెన్ ఫోరమ్.



### ప్రతి శుక్రవారం తప్పక నిర్వహించాలి. కమిషనర్ ఎన్.మౌర్య.

**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 3పల్లె వెలుగు**

పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఓపెన్ ఫోరమ్ నిర్వహిస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో పట్టణ ప్రణాళిక ఆధ్వర్యంలో ఓపెన్ ఫోరం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం తప్పకుండా ఓపెన్ ఫోరం కార్యక్రమం నిర్వహించి, పట్టణ ప్రణాళిక విభాగంలో వచ్చే ఫిర్యాదులు చర్చించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. మార్చి నెలాఖరులోపు పెండింగ్ లో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణాలకు పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు లేనిదే నిర్మాణాలు సాగించకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయా వార్డుల పరిధిలో సచివాలయం కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. నగరంలో అనుమతులు లేకుండా యాడ్ ఏజెన్సీలు ఏర్పాటు చేస్తే జరిమానాలు విధించాలని అన్నారు. యాడ్ ఏజెన్సీల బకాయిల వసూళ్లు పై ద ృష్టి సారించాలని అన్నారు. అనుమతులు లేకుండా %ఖ%నగరంలో జననమరణాలు, పండగల, నూతన వ్యాపారాల బ్యానర్లు ఏర్పాటు చేయకుండా చర్యలు చేపట్టాలని



అన్నారు. అనుమతులు ఉన్న వాటిని గడువు దాటితే తొలగించాలని అన్నారు. నగరంలో విచ్చలవిడిగా బ్యానర్లు ఏర్పాటు చేయకుండా ప్రింటింగ్ చేసే వారితో సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న టి.డి.ఆర్ బాండ్లు డోర్ నంబర్ కలిగిన వారికి మంజూరు చేసెలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఏసిపి బాలాజి, టిపిబిఓ లు మధుసూదన్, వంశీ, అన్ని సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రికి ఘన వీడ్కోలు

**కడప, చీఫ్ బ్యూరో జనవరి 3: పల్లె వెలుగు**

కేంద్ర శాస్త్ర సాంకేతిక, భౌగోళిక శాస్త్ర మంత్రివర్యులు డా. జితేంద్ర సింగ్ జిల్లాలో తన మూడు రోజుల పర్యటన ముగించుకొని శుక్రవారం ఉదయం 10.50 గంటలకు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి రోడ్డు మార్గాన తిరుపతి రేణిగుంట విమానాశ్రయం కు బయలుదేరి వెళ్లారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి శాలువాతో సత్కరించి, జ్ఞాపిక ను అందజేసి ఘన వీడ్కోలు పలికారు.

జిల్లా కలెక్టర్ తో పాటు కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే క ృష? చైతన్య రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, మున్సిపల్ కమీషనర్ మనోజ్ రెడ్డి, మైనారిటీ వెలేరే ఆఫీసర్ ఇమ్రాన్, ఇంఛార్జి సీపీవో హాజరతయ్య, టిడిపి పొలిట్ బ్యూరో శ్రీనివాసులు రెడ్డి పలువురు నేతలు వీడ్కోలు పలికారు.



## ఈకేవైసీ తప్పనిసరి...

**ఏవో పవన్ కుమార్...**



**వెలుగోడు జనవరి 03 పల్లె వెలుగు :** మోత్కూరు గ్రామం రైతులు సొసైటీ బ్యాంకులో అకౌంట్ ఉన్నవారికి ఈకేవైసీ తప్పనిసరి అని ఏఓ పవన్ కుమార్ తెలిపారు. వారు మాట్లాడుతూ.. ప్రాథమిక వ్యవసాయ కో-ఆపరేటివ్ సొసైటీ నందు బ్యాంకు ఖాతా కలిగిన రైతులకు ఈకేవైసీ తప్పనిసరి అని బ్యాంకు ఖాతాలను ఆన్లైన్ అంతర్జాలం చేయడమైనది కనుక 4812 మంది రైతులు ఖాతాల సవరణకు సంబంధిత గ్రామ సచివాలయం నందు ఈకేవైసీ రాగా ఇప్పటికీ 54 శాతం 2575 మంది పూర్తి చేశారు ఇంకా 2237 మంది రైతులు ఈ కేవైసీ చేయించుకోవాలని, అట్టి చేయించుకున్న వారికి మాత్రమే పంట రుణాలు ప్రభుత్వ సబ్సిడీలు తదితర బ్యాంకు సేవలు అందుతాయని, కావున ఆధార్ అనుసంధానమైన మొబైల్ కి ఓటిపి ద్వారా లేదా ఐరిస్ ద్వారా లేదా వేలిముద్ర ద్వారా సంబంధిత సచివాలయము నందు ఈకేవైసి చేయించుకోవాలని రైతులను ఏఓ కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది నాగలింగం పలువురు రైతులు పాల్గొన్నారు.



## కార్పెంటర్ దినోత్సవాన్ని ఏ పీ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించాలి



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 3 పల్లె వెలుగు** కార్పెంటర్ల దినోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించాలని కార్పెంటర్ల సంఘం ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు విజయ్ కుమార్ ఆచారి, రామాచారి లు డిమాండ్ చేశారు. ఆళ్లగడ్డ పట్టణంలోని కాళికామాత ఆలయ ఆవరణంలో శుక్రవారం సాయంత్రం రాష్ట్ర కార్పెంటర్ల సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కార్పెంటర్లను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. గత కరోనా సమయంలో కరోనా బ ృతి 10 వేలు అన్ని సామాజిక వర్గాలకు ఇచ్చారు కానీ కార్పెంటర్లకు మాత్రం ఇవ్వలేదన్నారు. కార్పెంటర్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని తద్వారా పనులు చేస్తున్న సమయంలో ఏదైనా హాని జరిగితే ప్రమాద భీమా రూ. రెండు లక్షలు వచ్చేదన్నారు. అలాగే విశ్వకర్మ యోజన కింద విశ్వబ్రాహ్మణులకు రుణాలు అందిస్తామని గత ప్రభుత్వం నుండి చెబుతున్న కూడా ఇంతవరకు ఆచరణ యోగ్యం కాలేదు అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కార్పెంటర్లకు విశ్వకర్మ యోజన కింద రుణాలు మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ల సంఘం నంద్యాల జిల్లా కమిటీ సభ్యులు ఖాదర్బాషా, కార్పెంటర్ల సంఘం ఆళ్లగడ్డ వైస్ ప్రెసిడెంట్ గేజ్ మిషన్ భాష, సెక్రటరీ మాబు పీరా,కోశాధికారి మా భాష, కార్పెంటర్లు పెద్ద సుబ్బయ్య చారి, పెద్ద హుస్సేనయ్య, యాడికి గోపాల్ ఆచారి, హుసేని, మా భాష, హుస్సేన్ బాషా, హరిక ృష? చారి, మహబూబ్నగర్ భాష, ఆలమూరు మహమ్మద్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లి లో రోడ్లకు మహార్ధాశ

## టిడిపి మండల కన్వీనర్ శీలం హరి కుమార్ రెడ్డి



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 3 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలం రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 2.80కోట్లు నిధులు మంజూరు చేయడంతో పలు గ్రామాల్లో రోడ్లు నిర్మించా మని టిడిపి మండల శీలం హరికుమార్ రెడ్డి తెలిపారు శుక్రవారం ఆయన బాచుపల్లిలో మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం రోడ్లను పట్టించుకున్న పాపాన పోలేదని సరేనా రోడ్డు మార్గాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు అన్నారు టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చొరవతో ఆళ్లగడ్డ మండల రోడ్లకు మహర్దశ వచ్చిందని తెలిపారు బాచుపల్లి కు 40 లక్షలు నిధులు మంజూరు కాగా ఈ నిధులతో నూతన రోడ్లను నిర్మించామని ఆయన తెలిపారు

# పోలీసుల ధైర్యసాహసాలు అమోఘం: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



పోలీస్ లోవరాజును ప్రత్యేకంగా అభినందించిన: ఎస్పి విక్రాంత్ పాటిల్ కాకినాడ చీఫ్ బ్యూరో జనవరి 3 నంది పత్రిక గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న నలుగురిని ప్రాణాలకు తెగించి అరెస్టు చేసిన కాకినాడ జిల్లా పోలీసులు. ప్రాణాలకు తెగించి ధైర్య సాహసాలతో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఉత్తరప్రదేశ్ కు చెందిన నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసిన కిర్లంపూడి పోలీసులు అభినందించిన జిల్లా ఎస్పీ.కిర్లంపూడి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ లోవరాజు చూపిన ధైర్య సాహసాలను అభినందించిన జిల్లా ఎస్పీ. అసమాన ధైర్య సాహసాలు చూపిన కానిస్టేబుల్ లావరాజును పోలీస్ శాఖ ప్రభుత్వం అభినందిస్తోంది. కాకినాడ జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్, ఆదేశములతో పెద్దాపురం ఎస్డిపిఓ శ్రీహరిరాజు ఆద్వర్యములో 4గురు ముద్దాయిలను అరెస్టు చేశారు. ఈ నలుగురు ముద్దాయిలు ఉత్తర ప్రదేశ్ కు చెందినవారు. ముద్దాయిలను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి హత్య యత్నమునకు ప్రయత్నించిన ఒక కారును మరియు 68.6 కేజిల గంజాయిని, నాలుగు సెల్ ఫోన్లును స్వాదినం చేసుకున్నా జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ %=ఖ%, కిర్లంపూడి ఎస్ఐ సతీశ్ బ ృందం . కిర్లంపూడి పీఎస్, జగ్గంపేట సర్కిల్, పెద్దాపురం సబ్ డివిజన్, ఎన్డీపీఎస్ చట్టం 1985 ప్రకారం %జతీ.చీశీ. 01/2025 ఖ/o శీఎ109, 121 =/ఠ% 3(5) బీఎన్ఎస్ %఑ వావఠ 8(ఛ) =/ఠ% 20(బి) (2)(సి) గా ఒక ఎన్డీపీఎస్/హత్యాయత్నం కేసు నమోదైంది.ఇది 01.01.2025 న అర్ధరాత్రి 12.15 గంటలకు కిర్లంపూడి మండలం టోల్ప్లాజా, క ృష?వరం గ్రామం మరియు సమీపంలోని పోలవరం కెనాల్ వద్ద జరిగిన నేరం మరియు 01.01.2025 న ఉదయం 7/02.01.2025 న ఉదయం 7 గంటలకు నివేదించబడింది. డిసెంబర్ 31వ తేదిని పురస్కరించుకుని క ృష?వరం టోల్గేట్ వద్ద వాహనంలు తనిఖీ చేస్తూ విధులు నిర్వహిస్తుండగా, %ఖూ81దీణ%4243 నెంబరు గల కారు డ్రైవర్ అనుమానాస్పదంగా అతివేగంతో, నిర్లక్ష్యంగా కారును నడపడం గమనించిన కిర్లపూడి పీఎస్ వారిని అడ్డుకునే ప్రయత్నం చేశాడు.ఇంతలో కారు డ్రైవర్ అతివేగంగా కారు నడుపుతూ నా సిబ్బందిని చంపాలనే ఉద్దేశ్యంతో వారిపైకి దూసుకొచ్చాడు. ఫలితంగా అతడిపై తీవ్ర గాయాలు కావడంతో మెడికవర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు."". ఫిర్యాదుదారుడి ఫిర్యాదు మేరకు కిర్లంపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో %జతీ.చీశీ. 01/2025 ఖ/o 109 దీచీూ% గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు."". ""దర్యాప్తులో భాగంగా %ఖూ81దీణ%4243 నెంబర్ ఉన్న కారులో అక్రమంగా గంజాయి ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో గెజిటెడ్ అధికారి, ఇద్దరు మధ్యవర్తులు, సిబ్బంది దాడులు నిర్వహించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

**నిందితులు:-**

1. తరుణ్ కుమార్, ఎస్/ఓ మహేష్ చాన్, ఎ/38 సంవత్సరాలు యోకి సికిందరం, హాథ్రస్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం,
2. జాహిద్, ఎస్/ఓ ఇదారీష్, ఎ/44 సంవత్సరాలు, సికింద్రం, హాథ్రస్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం,
3. ముస్తాకిమ్, సి/ఓ ఇబ్రహీం, ఎస్/ఓ మొహమ్మద్ వారిస్, ఎ/30 ఇయర్స్, అసిక్ అలీ రోడ్, ఎస్.కె.లాడ్జి, మద్రాద్వారపల్లి, గాలిభుజ్పురా, కోయిల్, అలీగఢ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం,
4. మొహమ్మద్ జకీర్ ఖా, ఎస్/ఓ ఫరాహిల్ ఖాన్, ఎ/33 సంవత్సరాలు, అసిక్ అలీ రోడ్, ఎస్.కె.లాడ్జి, మద్రాద్వారపల్లి, గాలిభుజ్ పురా, కోయిల్, అలీగఢ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం,

కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామం పోలవరం కనాల్ వద్ద %ఖూ81దీణ%4243 నెంబర్ కారులో గంజాయిని తరలిస్తుండగా పై ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగింది.

విచారణలో నిందితులు అనగా ఏ1 నుంచి ఏ4 వరకు గంజాయిని పాడేరు ఏజెన్సీ ప్రాంతం నుంచి ఉత్తర ప్రదేశ్ రాస్త్రం లోని అలిఘడ్ కు తరలిస్తుండగా, నిషేధిత గంజాయిని చివరి రిసీవర్ అయిన సానా మహమ్మద్, పాడేరుకు చెందిన రాజశేఖర్ సహకారంతో 31.12.2024/01.01.2025 ఉదయం 12 గంటలకు క ృష?వరం టోల్గేట్ వద్దకు చేరుకోగానే



పోలీసులు అడ్డుకున్నారు.నిందితులు అనగా ఏ1 నుంచి ఏ4 వరకు వారిని చంపే ఉద్దేశంతో వారి పైకి దూసుకెళ్లారు. రూ.3,43,000/- విలువ చేసే 68.6 కేజీలు గంజాయి (3 బ్యాగుల్లో ఉన్న 31 ప్యాకెట్లు), ఒక వైట్ కలర్ మహీంద్రా ఎక్స్ యూవీ 500 ఎఫ్ డబ్ల్యూడీ నెం. %ఖూ 81 దీణ% 4243, ఇంజన్ నెంబరు: %ఎజీఖీ4దీ%24605, ఛాసిస్ నెంబరు: %హీూ౯2ఎజీఖఖీ6జ%19148, రూ.20,50,000/- విలువ చేసే నాలుగు సెల్ ఫోన్లు, రూ.20,000/- నగదు రూ.2,700/- విలువ చేసే మొత్తం రూ.6,15,700/- మరియు మధ్యవర్తి నివేదిక ద్వారా నిందితుల వద్ద నుంచి (ఏ1 నుంచి ఏ4) స్వాదిన పరచుకున్నారు."".విధి నిర్వహణలో ఉన్న పోలీసు వారిపై హత్యాయత్నం చేసి, అక్రమముగా గంజాయి తరలిస్తున్న వారిని 24 గంటలు తిరగ కుండా పట్టుకోవడములో ఎంతో ధైర్య సాహసము చేసిన జగ్గంపేట సిఐ వై ఆర్ కె కిర్లంపూడి ఎస్సై సతీష్ మరియు వారి సిబ్బంది అయిన క్రైమ్ హెచ్సి జె నాగరాజు , కానిస్టేబుల్. ఆర్ లోవరాజు (గాయపడిన ఆసామి), కానిస్టేబుల్ టీఎస్ దుర్గా ప్రసాద్ ఏ జయరాం హెూం గౌర్డ్స్ ప్రసాద్, గిరిలను ఎస్పి విక్రాంత్ పాటిల్, ఐపిఎస్ అభినందించారు. కాకినాడ మేడి కవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కిర్లంపూడి పిసి లోవరాజు వైద్యానికి సంబంధించి పోలీస్ శాఖ ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు కిర్లంపూడి పిసి లోవరాజు కు ప్లాస్టిక్ సర్జరీ చేయడం జరిగిందని, సీనియర్ వైద్యుల పరిరక్షణలో ఉన్నారని, ఈరోజు ఉదయం ఆసుపత్రికి వెళ్లి లోవరాజును పరామర్శించి డాక్టర్లతో మాట్లాడటం జరిగిందని వైద్యులు కావలసిన ప్లాస్టిక్ సర్జరీ చికిత్స చేసినట్లు మరి కొద్ది రోజుల్లో డిశ్చార్జ్ చేయనున్నట్లు తెలియచేశారు. కిర్లంపూడి కానిస్టేబుల్ లోవరాజు తన ప్రాణాలకు తెగించి నేరస్తులను పట్టుకోవడానికి సాహసం చేశాడని, లోవరాజు వెంటనే కోలుకొని తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్షించారు.

# ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**విద్యార్థులు సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడవాలి :**

**ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి**

**ప్రధమ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే: ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య**

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 3 పల్లె వెలుగు** సావిత్రిబాయి పూలే జయంతి సందరరేగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలోని వై.పి.పి.ఎం ప్రభుత్వ



ప్రభుత్వ హై స్కూల్ ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిఎం వి రామచంద్రారెడ్డి, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీఈ కార్యక్రమానికి హాజరైసావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని నాడు ఆమె చేసిన విద్యా బోధన గురించి క్లుప్తంగా వివరించారు సావిత్రి భాయి పూలే అడుగుజాడల్లో నడవాలని ఆమె ఆశయాలను నెరవేర్చాలని విద్యార్థులకు తెలిపారు



అనంతరం సీనియర్ మహిళా ఉపాధ్యాయులు మాధవి మరియు షమీం బాను ని శాలువలతో ఘనంగా సన్మానించారు అలాగేమహిళా ఉపాధ్యాయులు అందరికీ ఎమ్మెల్సీ చేతుల మీదుగా బహుమతిని అందజేశారు అనంతరం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పి.వీర రాఘవయ్య మరియు ఉపాధ్యాయ బ ృందం అంతా ఎమ్మెల్సీ ఎంవి రామచంద్ర రెడ్డిని దుశ్శలువతో ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే ఆమె చేసిన సేవలు విశిష్టతను గురించి విద్యార్థులకు వివరించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు





# ఇజ్ తెమాకు కట్టతిట్టమైన భద్రత కల్పించాలి.... ఎస్పీ





**ఇజ్ తెమాకు ఏర్పాట్లను**

**పరిశీలించిన జిల్లా ఎస్పీ,**

**డివిజన్ స్థాయి పోలీస్ అధికారులతో**

**సమీక్షించిన ఎస్పీ,**

**నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా,**

ఆత్మకూరు జనవరి 3 పల్లె వెలుగు ఆత్మకూరు పట్టణంలో ఎంతో ఆరాటంగా జరిగేఇజ్ తెమా కార్యక్రమానికి కట్టదిట్టమైన భద్రత కల్పించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి పోలీసు అధికారిపై ఉందని నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా అన్నారు శుక్రవారం పట్టణ చివర్లో ఏర్పాటు చేసిన ఇజ్ తెమాకు ప్రాంతన్న సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు,ఇజ్ తెమా ఏర్పాట్లపై నిర్వాహకులను ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకుని భద్రత ఏర్పాటు పై డిఎస్పి రామాంజి నాయక్ ను అడిగి తెలుసుకున్నారు, అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఇజ్ తెమా కార్యక్రమాన్ని ముస్లిం సోదరులు అత్యధిక భక్తిశ్రద్ధలతో జరిగిందని ఈ కార్యక్రమానికి లక్షలాదిగా ముస్లిం సోదరులు హాజరు కావడం జరుగుతుందన్నారు డివిజన్ స్థాయి పోలీస్ అధికారులు సమన్యాయంతో ట్రాఫిక్ భద్రత సమస్యలు తలెత్తకుండా కట్టదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు, ,ఇజ్ తెమా నిర్వాకులతో ఇతర శాఖ అధికారులతో సమన్వయ మై ఇజ్ తెమా ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు, అనంతరం డిఎస్పి కార్యాలయంలో డివిజన్ స్థాయి పోలీసు అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి పలు అంశాలపై చర్చించి రికార్డులను పరిశీలించారు, కేసులు నేరాలు శాంతి భద్రతలపై ఆరా తీసి పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఈయన వెంట డిఎస్పి రామాంజనేయ డివిజన్ లోని సిఐలు ఎస్సైలు ఉన్నారు,

## సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి



విజయవాడ చీఫ్ బ్యూరో జనవరి 3 పల్లె వెలుగు సచివాలయం సీఎం ఛాంబర్ లో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సింగారెడ్డి గోవర్ధన్ రెడ్డి.కడపలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి రెండు ఎకరాల స్థలం కేటాయించినందుకు ముఖ్యమంత్రికి క ృతజ్ఞతలు తెల్పిన గోవర్ధన్ రెడ్డి జిల్లాలో అంకితభావంతో పార్టీ విజయానికి క ృషి చేసిన టిడిపి నేతలు, కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని విన్నపంజిల్లా రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి పార్టీకి కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని అని తెలిపారు

## జ్ఞానజ్యోతి సావిత్రి బాయి పూలే.



బేతంచెర్ల జనవరి 3 పల్లె వెలుగు . అజ్ఞానమనే శత్రువుని విద్యతో మాత్రమే తుదముట్టించగలమని తెలియజేసిన గొప్ప జ్ఞానజ్యోతి సావిత్రిబాయి పూలే అని ప్రధానోపాధ్యాయుడు మద్దిలేటి రెడ్డి తెలిపారు. గోర్లగుట్ట ప్రాథమికోన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ దళిత బహుజన స్త్రీ జనోదరణకు, సమాజంలోని అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసిన చైతన్య మూర్తి, మహిళా విద్యకు తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగమయి, విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సంఘ సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని తెలిపారు. ఆమె గొప్ప నాయకి, మానవి, కవయిత్రి, ఉద్యమకారిణి, సామాజిక విప్లవ మాతృమూర్తి, బహుజన చైతన్య సూర్తీ అని, చక్కటి ఆలోచనలు, త్యాగము, సేవ, నిబద్ధత కల ఆదర్శ సహచరి అని, అనాధ బాలలను, శూద్ర బాలికలను తమ బిడ్డలుగా భావించి, వారికి విద్యను అందించడంలోనూ, వితంతు పునర్వివాహాలు జరిపించడంలోనూ, ముఖ్యంగా స్త్రీ విద్యకై ఆమె చేసిన పోరాటాలు అందరికీ సూర్తిదాయకమని కొనియాడారు. ఆనాటి కాల పరిస్థితులను గూర్చి, విద్యార్థులు కళ్ళకు కట్టినట్లుగా వేసిన సావిత్రి బాయి పూలే నాటకము అందరినీ ఆకర్షించింది. స్త్రీవిద్య గురించి విద్యార్థులు ఉపన్యాసములు, మంచి మాటలను గురించి మాట్లాడారు. బాలికలు సావిత్రి బాయి పూలే వేషధారణతో ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఫర్హత్ జహాన్, నసీం, మారుతి దేవి, శివ కుమార స్వామి, వరలక్ష్మి, మురళి మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్ల్ లో సావిత్రి బాయి జన్మదిన వేడుకలు

బేతంచెర్ల జనవరి 3 పల్లె వెలుగు బేతంచెర్ల మోడల్ స్కూల్లో తొలి మహిళ ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా మండల విద్యాధికారి గట్టు సోమశేఖర్ పాల్గొనగా, పాఠశాల ప్రిన్సిపల్ టి. మరియదాసు అధ్యక్షత వహించారు. తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి సేవలను, జ్యోతిబాపూలే సేవలను కొనియాడారు. అణగారిన జీవితాలలో అక్షర దీప్తిని వెలిగించిన మహనీయులు సావిత్రిబాయి దంపతులు అని ఎంఈఓ కొనియాడారు. బడుగు బలహీన వర్గాల జీవన గమనాలలో దిక్సూచిగా జ్యోతిబా పూలే నిలబడ్డారని,ప్రిన్సిపల్ మరియదాసు స్మరించుకున్నారు. పల్లె పల్లెలు విజ్ఞాన కాంతులు వెదగలడానికి మహిళా ఉపాధ్యాయులు ప్రధాన కారణమని పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి మహిళా టీచర్ అభినవ సావిత్రిబాయి పూలే అని, తెలుగు ఉపాధ్యాయులు గంగుల నాగరాజు గుర్తు చేసుకున్నారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సావిత్రిబాయి జ్యోతిబాపూలే విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా స్మరించుకున్నారు. మహిళా ఉపాధ్యాయులకు సన్మానించి వారి సేవలను కొనియాడుతూ అతిధులతో, పేరెంట్ కమిటి వారితో సన్మానం చేయించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో చైర్మన్ బాలక ృష? ఎం డి ఎం క ృష?య్య ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు. జాతీయ గీతాలు కార్యక్రమం ముగిసింది.

## రోడ్ల నిర్మాణాల తనిఖీలు



కొత్తపల్లి: జనవరి 03 పల్లె వెలుగు మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో వేసిన రోడ్ల నిర్మాణాలను శుక్రవారం క్వాలటీ కంట్రోల్ అధికారి గంగాద్రి, సామాజిక తనిఖీ శాఖ డీఆర్పీ మనికంఠలు తనిఖీ చేశారు. ముందుగా జగనన్న కాలనీలోని గ్రావెల్ రోడ్లను సక్రమంగా ఉన్నాయా లేదా అని కొలతలు తీశారు. అదేవిధంగా ఎన్ఆర్ఆజీఎస్ పథకంలో భాగంగా నిర్మించిన మెయిన్ రోడ్డులోని సీసీరోడ్డును సక్రమంగా ఉన్నాయాలేదా అని కొలతలు తీసుకున్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో జగనన్న కాలనీలో ఇనోాగ్రెస్లో ఉన్న రోడ్లు నిర్మాణం చేశారా లేదా, పక్కా కొలతలో నిర్మించారా లేదా అని ఆరా తీశామన్నారు. తదుపరి నివేధికలు ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. కొలతల ఆధారంగా తదుపరి చర్యలు ఉన్నతాధికారులు తీసుకుంటారని చెప్పారు. అదేవిధంగా నూతనంగా రైతు నిర్మించుకుంటున్న గొర్రెల షెడ్డును కూడా తనిఖీ చేసి కొలతలు తీశామన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ కిరణ్, ఫీల్డ్ అసిస్టెంట్ కళ్యాణ్ కుమార్ తదితరులు ఉన్నారు.



## లారీ లోడింగ్ అన్ లోడింగ్ హమాలీ వర్కర్స్ కార్యాలయంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు.



నందికొట్కూరు జనవరి 3 పల్లె వెలుగు స్థానిక పట్టణంలోని ఏఐటియుసి అనుబంధ యూనియన్ లారీ లోడింగ్ అన్లోడింగ్ హమాలీ వర్కర్స్ కార్యాలయం నందు శుక్రవారము సిపిఐ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వి రఘురామమూర్తి హాజరయ్యారు. ఈ సందరరేగా వారు లోడింగ్ అన్ లోడింగ్ హమాలీ వర్కర్స్ తో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందరరేగా రఘురామమూర్తి మాట్లాడుతూ స్త్రీ విముక్తి కోసం, మహిళల అభ్యున్నతి కోసం, అహర్నిశలు శ్రమించి వారి విద్య అభివ ృద్ధికి క ృషి చేసిన గొప్ప వీర వనిత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మహానంది, మరియు కార్మిక వర్గ నాయకులు సుంకన్న, వెంకటేశ్వర్లు, సంజన, రమణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాసావిత్రిబాయి పూలే 194 జయంతి వేడుకలు



దొర్నిపాడు జనవరి 3 పల్లె వెలుగు మండల కేంద్రమైన దొర్నిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందరరేగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహిళా విముక్తి ఉద్యమానికి నాంది పలికిన దేశపు తొలి మహిళ ఉపాధ్యాయురా లు గొప్ప సామాజిక సేవకురాలని కొనియాడారు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి పాఠశాలలోని ఉపాధ్యాయు లు జయలక్ష్మి సరస్వతి, ఉమాదేవి ,శివ శంకరమ్మ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు

## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకం అమలు



పాములపాడు జనవరి 03 పల్లె వెలుగు – ఏపీ రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్ర విద్య %ు% ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు చేతుల మీదుగా ప్రారంభిస్తారని ప్రభుత్వ టెలికాం సలహా కమిటీ మెంబర్ %ు% నందికొట్కూరు నియోజవర్గ యువ నాయకులు కురువ.రమేష్ పాములపాడులో ఏర్పాటుచేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందరరేగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు %ు% ప్రభుత్వ టెలికాం సలహా కమిటీ మెంబర్ రమేష్ మాట్లాడుతూ ఈ నెల-1 నుంచి స్టార్ట్ చేస్తారని భావించినా అనివార్య కారణాల రీత్యా జనవరి-4వ తేదీన నేటి నుంచి ప్రారంభించాలని కూటమి సర్కారు నిర?యించిందన్నారు. విజయవాడలోని, పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో రాష్ట్ర విద్య %ు% ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు చేతుల మీదుగా మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రారంభిస్తారన్నారు. రాష్ట్రంలోని 475 కాలేజీల్లో జరిగే ఈ మధ్యాహ్న భోజన కార్యక్రమం కోసం సర్కారు రూ.115 కోట్లు కేటాయించిందన్నారు.

## వైఎస్సార్సీపీ పార్టీ జిల్లా కార్యదర్శిగా షేక్ మహమ్మద్ గౌస్



కొత్తపల్లి:జనవరి 3 పల్లె వెలుగు నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ పార్టీ జిల్లా కార్యదర్శిగా మండలంలోని శివపురం గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్ గౌస్ న్ను ఎన్నికచేస్తూ పార్టీకార్యాలయం నుంచి శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. జిల్లా కార్యదర్శిగా ఎంపికైన గౌస్ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తామన్నారు. మండలంలో పార్టీ బలోపేతానికి, కార్యకర్తలకు అండగా ఉంటామని చెప్పారు. అదేవిధంగా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల పార్టీ గెలుపుకోసం తమ వంతు క ృషిచేస్తానని అన్నారు.

# భారతదేశపు తొలి మహిళ ఉపాధ్యాయురాలుసావిత్రిబాయి పూలే

## మోడల్ స్కూల్ లో సావిత్రి బాయి జన్మదిన వేడుకలు



**బేతంచెర్ల జనవరి 3 పల్లె వెలుగు** . బేతంచెర్ల మోడల్ స్కూల్లో తొలి మహిళ ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా మండల విద్యాధికారి గట్టు సోమశేఖర్ పాల్గొనగా, పాఠశాల ప్రిన్సిపల్ టి. మరియదాసు అధ్యక్షత వహించారు. తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి సేవలను, జ్యోతిబాపూలే సేవలను కొనియాడారు. అణగారిన జీవితాలలో అక్షర దీప్తిని వెలిగించిన మహనీయులు సావిత్రిబాయి దంపతులు అని ఎంఈఓ కొనియాడారు. బడుగు బలహీన వర్గాల జీవన గమనాలలో దిక్సూచిగా జ్యోతిబా పూలే నిలబడ్డారని,ప్రిన్సిపల్ మరియదాసు స్మరించుకున్నారు. పల్లె పల్లెలు విజ్ఞాన కాంతులు వెదగలడానికి మహిళా ఉపాధ్యాయులు ప్రధాన కారణమని పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి మహిళా టీచర్ అభినవ సావిత్రిబాయి పూలే అని, తెలుగు ఉపాధ్యాయులు గంగుల నాగరాజు గుర్తు చేసుకున్నారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సావిత్రిబాయి జ్యోతిబాపూలే విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా స్మరించుకున్నారు. మహిళా ఉపాధ్యాయులకు సన్మానించి వారి సేవలను కొనియాడుతూ అతిథులతో, పేరెంట్ కమిటి వారితో సన్మానం చేయించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో చైర్మన్ బాలకృష? ఎం డి ఎం కృష?య్య ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు. జాతీయ గీతాలు కార్యక్రమం ముగిసింది.




**పల్లె వెలుగు డిసెంబర్ 03** భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194 వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. డోన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ యు ఐ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు తెలుగు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో భారతదేశంలోని తొలి మహిళ ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త అయిన సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల మహిళా ఉపాధ్యాయురాలకు కళాశాల ప్రిన్సిపల్ కృష?య్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుబ్బు యాదవ్, కళాశాల ఉపాధ్యాయులు ,విద్యార్థుల సమక్షంలో వారికి శాలువాలు కప్పి జ్ఞాపికల ద్వారా సన్మానించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా సాయిగాన్ అనే గ్రామంలో జన్మించారు. ఆమెకు అతి చిన్న వయసులోనే జ్యోతిరావు పూలే తో వివాహం అయ్యింది. అయితే ఆమెకు చదువు పట్ల ఆసక్తి ఉండటంతో భర్త జ్యోతిరావు



పూలే ఆమెను విద్యావంతురాలిగా చేసి ఉపాధ్యాయ శిక్షణ ఇప్పించారు. భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయులుగా నియమితులై మొదటి మహిళా పాఠశాలలను ఏర్పాటు చేసి అతి తక్కువ సమయంలోనే 20 పాఠశాలలకు పైగా ప్రారంభించి మహిళలు చదువుకోవాలని సంకల్పంతో మొదటి అడుగు వేసిన మొదటి మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే. అయితే ధనిక వర్గాల వారు ఆమెను అడ్డుకోవడానికి పాఠశాలకు వెళ్లే దారిలో ఆమెపై బురద చెల్లితే ఆమె మరోచీర వెంట తీసుకుని వెళ్లి పాఠశాల యందు చీరను మార్చుకొని విద్యార్థినీలకు విద్యను అందించేది. సావిత్రిబాయి పూలే బాల్య వివాహాలను వ్యతిరేకించేది, ఎంతో సమాజ సేవ చేస్తూ చివరికి సావిత్రిబాయి పూలే సమాజ సేవలోనే మరణించింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు మాబు, మధు, నవీన్ కళాశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## నగర పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.



**బేతంచెర్ల జనవరి, 3 పల్లె వెలుగు** . ఎన్నికల ముందు టిడిపి జాతీయ అధ్యక్షులు, ప్రస్తుత ఎపి. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పారి శుధ్య కార్మికులకు,మున్సిపల్ సిబ్బందికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని శుక్రవారం బేతంచెర్ల నగర పంచాయితీ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీఐటీయూ నాయకులు వై ఎల్లయ్య, వైబి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు పూర్తి కావస్తున్నాటిడిపి కూటమి మున్సిపల్ కార్మికులకు, సిబ్బందికి ఇచ్చిన మాట నెరవేర్చలేదన్నారు. నాన్చుడి ధోరణితో ప్రభుత్వం కాలయాపన చేస్తే కార్మికులు ఐక్యమై పెద్ద ఎత్తున ఉద్యమాలను నిర్మించి పోరాటల ద్వారా సాధించుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అధిక సంఖ్యలోనగర పంచాయితీ కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్త్రీల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే.



**నందికొట్కూరు జనవరి 3 పల్లె వెలుగు** సమాజంలో కులతత్వం, పురుషాదిక్యాత ధోరణి కలిగి ఉన్న సమాజంలో పీడిత ప్రజల స్త్రీల విద్య అభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను కార్మిక మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఎస్ బి బి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు మహిళా సంఘం నాయకురాళ్లతో కలిసి సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకురాలు మల్లేశ్వరమ్మ, అమలేశ్వరి, ముత్తు జాబి, రైతు సంఘం జిల్లా నాయకులు వేల్పుల ఏసన్న, ఇస్రాయిల్, కార్మిక సంఘం జిల్లా నాయకులు షేక్షావలి, మహబూబ్బాషా, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ డైలీ వేజ్ కార్మికులకు వేతనాలను పెంచాలి.



**నందికొట్కూరు జనవరి 3 పల్లె వెలుగు** నందికొట్కూరు మున్సిపాలిటీ లో వివిధ శాఖలలో పనిచేస్తున్న డైలీ వేజ్ కార్మికుల వేతనాలు పెంచాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బుధవారం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ మండ్రా శివనానంద రెడ్డి లకు సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి వై నరసింహులు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీ నందు గత ఆరు సంవత్సరాలుగా 60 మంది పారిశుద్ధ్య కార్మికులు డైలీ వేజ్ కార్మికులుగా పనిచేస్తున్నారని, వీరు కనీస వేతనానికి నోచుకోకుండా కేవలం 9,600 రూపాయలకు మాత్రమే పనిచేస్తున్నారని, పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని జిల్లా కార్యదర్శి వై నరసింహులు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, టిడిపి నేత మండ్రా శివానందరెడ్డి లకు కార్మికులు పడుతున్న కష్టాలను వివరించారు. పారిశుద్ధ్య కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే వారికీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఎం గోపాల్, మున్సిపల్ డైలీ వేజ్ కార్మిక సంఘం అధ్యక్షులు అశోక్, సభ్యులు భాస్కర్, లింగన్న, శ్యామ్, సూర్య దాస్ , లాజర్, శివాజీ పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**పాములపాడు జనవరి 03పల్లె వెలుగు** మండల కేంద్రంలో గల శ్రీ శక్తి భవనం యందు ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు

ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ లింగాల స్వాములు ఏపిఎం ఉమాదేవి మాట్లాడుతూ సమాజంలోని కులతత్వం, పురుషాధిక్యత ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా సావిత్రిబాయి కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ సావిత్రిబాయి ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలనీ పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి.. స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి, గొప్ప రచయిత్రి.లి మంచి వక్త.. కులం, పితృస్వామ్యంపై కలం యుద్ధం నడిపిన కవయిత్రి.. యుక్తవయసులోనే తన సౌఖ్యాలను వదులుకొని శూద్రులకు, దళితులకు పాఠశాలలు నడిపిన గొప్ప మానవి. స్త్రీపురుషులు కులమతాలకతీతంగా విద్యనభ్యసించడం సహజమైన హక్కు ఉంటుందని, అందుకే అందరూ చదవాలి... అందరూ సమానంగా బ్రతకాలి... అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలే అని వారు కొనియాడారు నేటి సమాజంలో సావిత్రిబాయి ప్రాముఖ్యత చాలా గొప్పదనీ ఆమె తన భర్తకు తోడునీడగా నడవడం మాత్రమే కాక, స్వయంగానే ఆమె సామాజిక విప్లవ మాతృమూర్తి అని ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ గొప్ప సృజనశీలిగా స్ఫూర్తిదాయినిగా ఎదిగిన నాయకురాలు, 19వ శతాబ్దంలో ఆమె సాగించిన కృషి ముందు కులం, వర్గం, లింగవివక్ష వంటి శక్తులన్నీ తలవంచక తప్పలేదనీ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ అనేక ఉద్యమాలు నడిపారనీ వితంతువులకు వివాహాలు నిర్వహించారు. 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా నమ్‌గాంవ్‌లో సావిత్రిబాయి జన్మించింది. తొమ్మిదేండ్ల వయస్సున జ్యోతిరావుపూలేను వివాహమాడింది. నిరక్షరాస్యురాలిగా ఉన్న సావిత్రిబాయికి భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు. విద్యాజ్ఞానం నేర్పి సామాజికో పాధ్యాయురాలిగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తెలుగు యువత మండల నాయకులు ఈ మధు కృష? సిఐటియు మండల కార్యదర్శి మేకల రాజు సీసీలు సౌభాగ్యమ్మ నాగన్న వివోలు పొదుపు లక్ష్మి మహిళలు పాల్గొన్నారు

## మహానంది పుణ్యక్షేత్రంలో ఈనెల 10న వైకుంఠ ఏకాదశి వేడుకలు



**మహానంది జనవరి 3 పల్లె వెలుగు** మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ సీతాలక్ష్మణ హనుమత్సమేత కోదండరామ స్వామి వారికి ఈనెల 10,వతేదీ శుక్రవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు మహానంది దేవస్థానం వేద పండితులు రవిశంకర్ అవధాని తెలిపారు.ఆయన మాట్లాడుతూ ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో స్వామివార్లకు ప్రత్యేక ఉత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు.తెల్లవారుజామున 4 గంటలకు ప్రత్యేక అభిషేకార్చనలు అనంతరం ఉత్సవమూర్తులకు విశేషాలంకరణతో క్షేత్రంలోని ఉత్తరద్వారం వద్ద కొలువుతీర్చి అక్కడ ఉత్తరద్వార పూజ,ప్రత్యేక అర్చనలు తిరుప్పావై సేవలు నిర్వహిస్తారన్నారు.అనంతరం కోదండరామాలాయంలో షుమారు 500 కేజీల వివిధ రకాల సుగంధభరిత పుష్పములతో లోకకళ్యాణార్థం లక్ష పుష్పార్చన వైభవంగా నిర్వహించబడుతుందన్నారు.ఈ పూజా కార్యక్రమాలకు నంద్యాల మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి,రామపుల్లమ్మ గార్ల సహకారంతో జరుపబడుతుందన్నారు.మరియు దాతలను శుక్రవారం కలిసి ఈవో , ఏఈఓ కలిసి స్వామివారి శేష వస్త్రంత సత్కరించి,తీర్థప్రసాదాలు అందించి వైకుంఠ ఏకాదశి వేడుకలకు ఆహ్వానించారు.ఈ వైకుంఠ ఏకాదశి వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని వేద పండితులు కోరారు.

## ఎట్టకేలకు బోనులో చిక్కిన పులి



**పల్లె వెలుగు జనవరి 03:-** గత కొద్ది నెలలుగా తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దుల్లో సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న పులి ఎట్టకేలకు చంద్రపూర్ అటవీ అధికారులు బోనులో బంధించారు. గత కొద్ది నెలలుగా ఈ అటవీ ప్రాంతాల్లోనే తిరుగుతున్న పెద్దపులి రహదారి వెంట రెగ్యులర్గా తిరుగుతుండడంతో వేటగాళ్ల దృష్టి పడే ప్రమాదము ఉండడంతో చాకచక్యంగా వ్యవహరించి దాదాపు వారం. రోజులుగా శ్రమించి పులిని ఎట్టకేలకు బోను లో బంధించి చంద్రాపూర్ కు తరలించారు అటవీ శాఖ అధికారులు. సిర్పూర్ టీ మండలంలోని మాకిడికి దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో అంతర్గాం అటవీ ప్రాంతంలో పులిని బోనులో బంధించారు. మత్తు మందు ఇచ్చి బంధించిన పులికి అవసర మైన వైద్యం అందించిన తర్వాత తడోబా పులుల సంరక్షణ కేంద్రంలో వదిలి పెట్టనున్నట్లు తెలుస్తోంది.

Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)AP Pin.code:518501 Cell No: 9849499960 9059696959

# ఇస్తేమా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ





**-ఇస్తేమా కు కట్టుదిట్టమైన భద్రత కల్పించాలి**

**-జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణాలి**

**-డివిజన్ స్థాయి పోలీస్ అధికారులతో సమీక్షించిన ఎస్పీ**

**-నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

**ఆత్మకూరు. జనవరి 03 .పల్లె వెలుగు** :ఆత్మకూరు పట్టణంలో ఎంతో ఆరాటేంగా జరిగే ఇస్తేమా కార్యక్రమానికి కట్టదిట్టమైన భద్రత కల్పించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి పోలీసు అధికారిపై ఉందని నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా అన్నారు.శుక్రవారం పట్టణ చివర్లో ఏర్పాటు చేసిన ఇస్తేమా ప్రాంతాన్ని సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు, ఇస్తేమా ఏర్పాట్లపై నిర్వాహకులను ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకుని భద్రత ఏర్పాటు పై డిఎస్పి రామాంజి నాయక్ ను అడిగి తెలుసుకున్నారు,అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, ఇస్తేమా కార్యక్రమాన్ని ముస్లిం సోదరులు అత్యధిక భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఈ కార్యక్రమానికి లక్షలాదిగా ముస్లిం సోదరులు హాజరు కావడం జరుగుతుందన్నారు.డివిజన్ స్థాయి పోలీస్ అధికారులు సమన్వయంతో ట్రాఫిక్ భద్రత సమస్యలు తలెత్తకుండా కట్టదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు, ఇస్తేమా నిర్వాకులతో ఇతర శాఖ అధికారులతో సమన్వయమై ఇస్తామ ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు,అనంతరం డిఎస్పి కార్యాలయంలో డివిజన్ స్థాయి పోలీసు అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి పలు అంశాలపై చర్చించి రికార్డులను పరిశీలించారు, కేసులు నేరాలు శాంతి భద్రతలపై ఆరా తీసి పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఈయన వెంట డిఎస్పి రామాంజనేయ డివిజన్ లోని సిఐలు ఎస్సైలు ఉన్నారు.

# విజిబుల్ పోలీసింగ్ లో క్షుణంగా వాహనాల తనిఖీలు







**నిభందనలు ఉల్లంఘించిన వారిపై తీసుకున్న చర్యలు**

**-జిల్లాలో కట్టుదిట్టంగా రాత్రి పహారాలు....**

**-జిల్లాలో విస్తృతంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యాక్రమాలు**

**నంద్యాల ప్రతినిధి. జనవరి 03 ..పల్లె వెలుగు** ):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం మరియు మధ్యం,ఇసుక,గంజాయి ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరుగకుండా నియంత్రించుటకు,శాంతిభద్రతల పరిరక్షణ కొరకు ప్రతిరోజు క్రమం తప్పకుండా విజిబుల్ పోలిసింగ్ నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించారు.నైట్ బీట్ లలో భాగంగా ప్రతి రోజూ సిబ్బంది వారి స్టేషన్ పరిదిలోని నేరచరిత్ర గలవారిపై,అనుమానితులపై మరియు రాత్రి వేళలో అనవసరంగా తిరిగే వారిపై ద ృషి నిఘా ఉంచుతూ అనుమానితుల వేలిముద్రలు తీసుకొని రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు ,గొడవలు జరగకుండా, మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.అర్ధరాత్రి దాటాక తెల్లవారుజాము వరకు రాష్ట్రీయ/ జాతీయ రహదారులపై వెళ్తున్న లారీలు, తదితర వాహనాలను ఆపి ఆ డ్రైవర్లకు ఫేష్ వాష్ అండ్ గో కార్యక్రమం కొనసాగిస్తున్నారు.జిల్లాలో సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ కొరకు వివిద పోలీసు స్టేషన్ ల పరిదిలో గ్రామాలు/పట్టణాలలో విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు వారి సిబ్బంది సహాయంతో అవగాహన కార్యాక్రమాలు ఏర్పాటు చేసి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి మోసపోవద్దని,మియొక్క వ్యక్తిగత వివరాలు అనగా బ్యాంక్ వివరాలు,ఫోటోలు ,అధార్ వివరాలు మొదలగునవి ఎవ్వరికీ పంపరాదని,ఎవరైనా మోసపోతే 1930 నెంబర్ కి లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ %ఒఒఒ.ఎఎవతీఒతీఅవ.స్తశీఙ.ఱఅ% లో గాని మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్ళి గాని ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాలపై విస ృతంగా అవగాహన కల్పిస్తున్నా నిభందనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహన చట్టాన్ని ఉపయోగించి గడిచిన 24 గంటల్లో డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహన ధ్రువపత్రాలు లేకుండా వాహనాలు నడిపే 540 మందిని గుర్తించి 1,66,635/-రూపాయలను జరిమానా విధించడం జరిగింది. అదేవిదంగా 260 మంది నుండి 50,735/- రూపాయలను జరిమానను రికవరీ చెయ్యడం జరిగింది.మద్యం సేవించి వాహనాలు నడిపే 16 మందిని గుర్తించి కేసులు నమోదు చెయ్యడంతో పాటు 13 వాహనాలను తదుపరిచర్య నిమిత్తం స్వాధీనం చేసుకోవడం జరిగింది.నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షనే లక్షంగా విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరమని తెలియజేస్తూ గడిచిన 24 గంటలలో 62 కేసులు నమోదు చేయడంతో పాటు బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయుచున్న వారిపై 86 కేసులు నమోదు చేసి 7020/- రూపాయలు జరిమాన విధించడం జరిగింది.ప్రజల జీవితాలను నాశనం చేసే మట్కా ,జూదం మొదలగు వాటిపై దాడులు చెయ్యడం జరిగింది.ఈ దాడులలో కోవెలకుంట్ల పోలీసు స్టేషన్ పరిదిలో పేకాట ఆడుచున్నారని రాబడిన సమాచారం మేరకు పోలీసు అధికారులు వారి సిబ్బంది సహాయంతో దాడి చేసి ఒక కేసు నమోదు చెయ్యడంతో పాటు 07 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి తదుపరి చర్య నిమిత్తం 4200/-రూపాయలను స్వాదినం చేసుకోవడం జరిగింది.కొలిమిగుండ్ల పోలీసు స్టేషన్ పరిదిలో పేకాట ఆడుచున్నారనే సమాచారం మేరకు సంబందిత పోలీసు అదికారులు దాడులు చేసి ఒక కేసు నమోదు చెయ్యడంతో పాటు తదుపరి చర్య నిమిత్తం 7000/-రూపాయలను స్వాదినం చేసుకోవడం జరిగింది. జిల్లాలో నాటు సారాయి ,అక్రమమధ్యం నియంత్రించడంలో భాగంగా ఒక కేసులు నమోదు చేసి 05 లీటర్ల నాటు సారాయిని స్వాదినం చేసుకోవడం జరిగింది.జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే డయల్ - 100/112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# పాఠశాల అభివృద్ధిలో ఎస్ఎంసి కమిటీలదే కీలక పాత్ర



**- మండల విద్యాశాఖ అధికారి మేరి సునీత**

**గడివేముల:** గడివేములలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసి సభ్యులకు మరియు ప్రధానోపాధ్యాయులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో, ఎంఈఓ మేరీ సునీత మాట్లాడుతూ, పాఠశాల అభివ ృద్ధిలో ఎస్ఎంసి కమిటీలదే కీలకపాత్ర అని, ఎస్ఎంసి కమిటీలు పాఠశాల అభివ ృద్ధికి చేదోడు వాదోడుగా ఉంటూ ఉపాధ్యాయులతో సహకరించాలని, ప్రతినెల పాఠశాలలో ఎస్ఎంసి కమిటీ సమావేశాలు నిర్వహించి, విద్యార్థుల ప్రగతి పై మరియు పాఠశాల అభివ ృద్ధిపై చర్చించాలని, పాఠశాలలో కానీ, విద్యార్థులకు కానీ ఏవైనా సమస్యలు ఉంటే, వీలైన వాటికి ఎస్ఎంసి కమిటీ స్థాయిలో పరిష్కరించాలని, వీలుకాని వాటిని అధికారుల ద ృష్టికి తేవాలని, ఎస్ఎంసి కమిటీలు పాఠశాలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ పాఠశాల అభివ ృద్ధికి మరియు విద్యార్థుల ఉన్నతికి తోడ్పాటును అందించాలని, ఈ శిక్షణ కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను పాఠశాల స్థాయిలో జరిగే సమావేశంలో చర్చించాలని ఎంఈఓ మేరీ సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.



## గొప్ప సంఘ సంస్కర్త రచయిత్రి సావిత్రిబాయి జయంతి



**డోన్ పల్లె వెలుగు డిసెంబర్ 03** సావిత్రిబాయి పూలే 194వ జయంతి ని శు క్రవారం ఉదయం సిపిఐ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. సావిత్రిబాయి పూలే 1831 జనవరి మూడున మహారాష్ట్రలోని సతారా జిల్లా సాయి గన్ అనే గ్రామంలో జన్మించారు. ఆమెకు అతి చిన్న వయసులోనే జ్యోతిరావు పూలే తో వివాహం అయింది. సావిత్రి పూలే చదువు పట్ల ఆసక్తి ఉండడంతో భర్త జ్యోతిరావు పూలే ఆమెను విద్యావంతురాలిగా చేసి ఉపాధ్యాయ శిక్షణ ఇప్పించారు. భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయులుగా నియమితులై మొదటి మహిళా పాఠశాలల ను ఏర్పాటు చేసి అతి తక్కువ సమయంలోనే 20 పాఠశాలలకు పైగా ప్రారంభించి మహిళలు చదువుకోవాలని సంకల్పంతో మొదటి అడుగు వేసిన మొదటి మహిళ ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే. ఈ కార్యక్రమంలో షమీం బేగం, అమ ృత రెడ్డి, షిరిడి, మాధవి, సూర్య పద్మావతి, షేక్ షబానా మొదలగు వారు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ రూరల్ సి ఐ ని సస్పెండ్ చేయాలి

**టిడిపి నాయకుల ధర్నా**



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 3, పల్లె వెలుగు** చాగలమర్రి మండల టీడీపీ కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి పై శుక్రవారం చిన్న వంగలి గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికలలో ఆళ్లగడ్డ రూరల్ సీఐ కంబగిరి రాముడు దురుసుగా ప్రవర్తించి, కాలర్ పట్టుకొని చేయి చేసుకున్నందుకు సి ఐ ని వెంటనే సస్పెండ్ చేయాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆళ్లగడ్డ తాలూకా టిడిపి నాయకులు ఆళ్లగడ్డ పట్టణం లోని నాలుగు రోడ్ల కూడలి నుండి డీఎస్పీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డీఎస్పీ కార్యాలయం ఎదురుగా ధర్న నిర్వహించి సీఐ డౌన్ డౌన్, వైసీపీ నాయకులకు వత్తాసు పలుకుతున్న సీఐ ని వెంటనే సస్పెండ్ చేయాలంటూ, సి ఐ వచ్చి క్షమాపణ చెప్పే వరకు ధర్నా కొనసాగిస్థామని టిడిపి నాయకులు నినాదాలు చేశారు. అనంతరం టిడిపి మండల కన్వీనర్ పై దురుసుగా ప్రవర్తించిన సి ఐ పై చర్యలు తిడుకోవాలని డిఎస్పీ రవికుమార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో ఆళ్లగడ్డ తాలూకా టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దయేత్తున పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం...



**చాగలమర్రి, జనవరి 3 పల్లె వెలుగు** భారతదేశ విద్యా వికాసానికి పునాదులు వేస్తూ స్త్రీ విద్యా విప్లవాన్ని ప్రారంభించిన సామాజిక సంఘసంస్కర్త , భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం స్థానిక 17వ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ చంద్రకళ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందఠరేగా పూర్వ ప్రాథమిక విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందఠరేగా టీచర్ చంద్రకళ మాట్లాడుతూ పూలే దంపతులు అన్ని వరా?ల బాలికలకు విద్యాలయాలు ప్రారంభించారన్నారు. విలువరాన్ల రక్షణ కోసం ఒక ఆశ్రమాన్ని ప్రారంభించి, బ్రాహ్మణ విధవరాలు కుమారుణి? దత్తతకు తీసుకొని పెంచి పెద్దవాడిని చేశారన్నారు. బ్రాహ్మణ స్త్రీలకు భర్త చనిపోతే శిరోమండనం చేసే ఆచారాన్ని సావిత్రిబాయి పూలే వ్యతిరేకించిందని ఆమె తెలిపారు. నిరాడంబరమైన వస్త్రధారణ, చేతిలో పుస్తకం, ముఖములో చిరునవ్వు, ఆమె వ్యక్తిత్వం అన్నారు. స్త్రీలకు విద్య అందించేందుకు ఆమె టీచరుగా మారడమే గాక భారతదేశంలోని టీచర్స్ లందరికీ మార్గదర్శకమైందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రాథమిక విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.ల

# చిన్న వంగలి పాల సొసైటీ వద్ద ఉద్రిక్తత....





**వాయిదా పడ్డ పాల సొసైటీ నామినేషన్లు....**

**ఉద్రిక్తతల మధ్య చినిగిపోయిన నామినేషన్లు**

**పోలీసుల సహకారంతో బయటపడ్డ ఎన్నికల నిర్వహణ అధికారులు...**

చాగలమర్రి, జనవరి 3పల్లె వెలుగు మండలంలోని చిన్న వంగలి గ్రామంలో గత ఏడాది డిసెంబర్ 4న నిర్వహించాల్సిన పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం డైరెక్టర్ల ఎన్నికలను అర్థాంతరంగా వాయిదా పడడంతో తిరిగి ఎన్నికలను జరిపే క్రమంలో బాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎదుట శుక్రవారం ఉద్రిక్తత నెలకొంది. దీంతో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం డైరెక్టర్ల ఎన్నికల నామినేషన్ల స్వీకరణ రెండవసారి అర్థాంతరంగా వాయిదా పడ్డాయి. ఎన్నికల నిర్వహణకు నంద్యాల విజయ డైరీ సీనియర్ సూపర్వైజర్ రామక ృషా?రెడ్డి ఎన్నికల నిర్వహణ అధికారిగా నియమిం పబడ్డారు. ఈ సందరరేగా ఎన్నికల అధికారి రామక ృషా?రెడ్డి మాట్లాడుతూ నామినేషన్ వేయడానికి మొదట ఇద్దరు, తర్వాత మరో ఇద్దరూ నామినేషన్లు దాఖలు చేయడానికి పాల సొసైటీ లోనికి రాగా వారి మధ్య ఘర్షణ మొదలు కావడంతో అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎన్నికల అధికారి చేతిలో ఉన్న నామినేషన్లు కూడా ఘర్షణలో చినిగిపోయాయి. ఎటు దిక్కు తోచని స్థితిలో పోలీసుల సహకారంతో ఎన్నికల నిర్వహణ అధికారులు బయటపడ్డారు. సొసైటీలో 85 మంది సభ్యులు ఓటు హక్కు కలిగి ఉన్నారని గత ఏడాది డిసెంబర్ 30న నోటిఫికేషన్ విడుదల చేసి షెడ్యూలు ప్రకటించారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి రెండు గంటల వరకు నామినేషన్లు స్వీకరణ, 4 తేదీన సాయంత్రం నాలుగు గంటల వరకు నామినేషన్లు పరిశీలన, ఏడవ తేదీన ఉదయం పది నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికల నిర్వహణ, అనంతరం ఓట్ల లెక్కింపు ఫలితాలు కూడా ప్రకటించనున్నట్లు నోటిఫికేషన్ లో పేర్కొనడం జరిగింది. తీవ్ర గర్షణలకు దిగకుండా శాంతియుత వాతావరణం లో ఎన్నికలను నిర్వహించేందుకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పాల సొసైటీ ఎన్నికలను నిలిపివేయడం జరిగింది. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా పోలీసు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు, ఆళ్లగడ్డ డీఎస్పి రవికుమార్ ఆధ్వర్యంలో అలగడ్డ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కంబగిరి రాముడు, కోవెలకుంట్ల సీఐ హనుమంత నాయక్, అలగడ్డ టౌన్ సిఐ సుధాకర్ రెడ్డి, చాగలమర్రి ఇన్చార్జి ఎస్ఐ హరిప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బలగాలను ఏర్పాటు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

## పాఠశాల నిర్వహణ కమిటీ శిక్షణ కార్యక్రమం..



చాగలమర్రి, జనవరి 3పల్లె వెలుగు మండల కేంద్రమైన చాగలమర్రి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వివిధ పాఠశాలల నిర్వహణ కమిటీఎస్ ఎం సి చైర్మన్ ల శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి న్యామతుల్లా హాజరయ్యారు. జిల్లా రిసోర్స్ పర్సన్స్ శేషాద్రి, మద్దిలేటి రాజు, ప్రసాదులు శిక్షణ అందించారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల సాధన ప్రమాణాలు, కమిటీ బాధ్యతలు మెరుగైన వసతుల కల్పన వంటి అంశాలపై చర్చించి అవగాహన కల్పించారు. ఈ సందరరేగా ఎంఈఓ న్యాయమతుల్లా మాట్లాడుతూ ఈ శిక్షణ పాఠశాలల అభివ ృద్ధికి బాటలు వేస్తూ విద్యార్థుల బోధనలో నాణ్యతను పెంచడానికి మైలురాయిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ లు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడిని కలిసిన ఎమ్మెల్యే నల్లిమిల్లి రామకృష్ణారెడ్డి



అమరావతి చీఫ్ బ్యూరో జనవరి 3 పల్లె వెలుగు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లో యూరియా, డి ఏ పి కొరత వలన రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారని,అదే విధంగా బ్లాక్ మార్కెట్ లో ఎరువుల ధర పెరగకుండా, రైతులు ఇబ్బందులకు గురి కాకుండా చూడాలని వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామక ృషా?రెడ్డి. ఈ సందరరేగా

వెంటనే స్పందించి రైతులు ఇబ్బంది పడకుండా ఎరువుల కొరత రానివ్వకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయాశాఖాధికారులను,తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు

## తెలుగులో ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయం హర్షించదగ్గ పరిణామం

**రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్**

**తెలుగు భాషకు సముచిత ప్రాధాన్యం దక్కిందన్న మంత్రి దుర్గేష్**



అమరావతి: చీఫ్ బ్యూరో జనవరి 3 పల్లె వెలుగు ఇకపై తెలుగులోనూ ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వాలన్న కూటమి సర్కారు నిర?యం పై రాష్ట్ర పర్యాటక, సాంస్క ృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేసారు.. ఈ మేరకు శు క్రవారం సాధారణ పరిపాలన శాఖ జీవో నంబర్ 3ను విడుదల చేయడంపై మంత్రి దుర్గేష్ స్పందిస్తూ కూటమి ప్రభుత్వంలో తెలుగు భాషకు సమచిత ప్రాధాన్యం దక్కిందని హర్షిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.. ఇటీవల విజయవాడలో జరిగిన ప్రపంచ ఆరవ తెలుగు రచయితల మహాసభలోనూ పలువురు భాషాభిమానులు, రచయితలు, వక్తలు ప్రభుత్వ జీవో ప్రతులు తెలుగులో ఉంటే బాగుంటుందన్న ప్రతిపాదనను పెట్టారని మంత్రి గుర్తు చేశారు.. తెలుగు భాషా పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, అందులో తాను భాగస్వామిని అవుతానని చెప్పిన మాటకు త్వరితగతిన స్పందన రావడం సంతోషంగా ఉందన్నారు. మాత ృభాషలోనే విద్యా బోధన జరగాలన్న నిర?యం కూడా త్వరలోనే వెలువడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు..

ఇంకా మంత్రి దుర్గేష్ ఏమన్నారంటే..తెలుగులో ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వాలన్న నిర?యం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. 90 శాతం మంది తెలుగు మాట్లాడే రాష్ట్రంలో తెలుగులో ఉత్తర్వులు జారీ చేయడం సహేతుకమైన నిర?యం అని తెలిపారు. తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పాటైన ఏపీలో తెలుగు భాషా సమగ్రతకు ఈ ఉత్తర్వులు దోహదపడ తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.. రాష్ట్ర భాషా, సాంస్క ృతిక వారసత్వాన్ని గౌరవించడంతో పాటు పారదర్శకత, సమగ్రతను ప్రోత్సహించడం కోసం, ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఉత్తర్వులు ఇకపై ఇంగ్లీష్‌తో పాటు తెలుగులో కూడా ప్రజలకు అందుబాటులో ఉండనున్నాయని వివరించారు.

## శ్రీశైలం లో ఘనంగ సాంస్కృతిక కార్యక్రమాలు



శ్రీశైలం. జనవరి 03 . పల్లె వెలుగు :శ్రీశైలంలో సాంస్కృతిక కార్యక్రమాలు దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాఘవేంద్ర కూచిపూడి డాన్సు, విజయవాడ వారిచే సంప్రదాయ న ృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద శుక్రవారం సాయంకాలం నుండి ఈ సంప్రదాయ న ృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో గణపతిస్తుతి, శివతాండవం, అయిగిరినందిని, శివాష్టకం, ఆనందనర్తనం, ఓం నమ:శివాయ తదితర గీతాలకు, అష్టకాలకు అంజలి, వర్షిత, లహరి, దేవీప్రియ తదితరులు న ృత్యప్రదర్శన చేయనున్నారు.

శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో నిర్వహించబడుతున్నాయి.



# ఉచిత ఇసుక పంపిణీ విధానాన్ని పక్కాగా అమలు చేయండి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**నూతన ఇసుక పాలసీ అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో విసి ద్వారా సమీక్షించిన మైన్స్ మరియు జియాలజి ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా**



కడప చీఫ్ బ్యూరో, జనవరి 3: పల్లె వెలుగు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇసుక పంపిణీ విధానాన్ని పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.

శుక్రవారం నూతన ఇసుక పాలసీ,ఇసుక బుకింగ్, సరఫరా,ఇసుక లభ్యత , పట్టా లాండ్స్ ,సెమీ మెకానిస్ట్ ఇసుక రీచ్లు వంటి అంశాలపై అమరావతి నుండి గనులు భూగర్భ శాఖ కార్యదర్శి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, గనులు భూగర్భ శాఖ అధికారులు హాజరయ్యారు.

ఈ సందరరేగా గనుల భూగర్భ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఉచిత ఇసుక పాలసీని మరింత మెరుగుపరచాలని కలెక్టర్లను ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాలలో ఉచిత ఇసుక పాలసీ పై ఆన్లైన్ రిజిస్ట్రేషన్, శాండ్ పోర్టల్ బుకింగ్ యాప్ పై అవగాహన పెంచాలన్నారు. సెమీ మెకనైజ్డ్ రీచ్ సమస్యలను పరిష్కరించి అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ప్రజల నుండి ఉచిత ఇసుక పాలసీపై ఫీడ్ బ్యాక్ లను సేకరించాలన్నారు. ఇసుక క్వాలిటీ విషయంలో సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ముఖ్యంగా పట్టా ల్యాండ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. మాన్యువల్ రీచల్ దగ్గర ఇసుక పంపిణీ ప్రక్రియ సజావుగా జరగాలన్నారు. ఆయా జిల్లాలలో ఇసుక ధరలను కలెక్టర్ లు పర్యవేక్షించాలని సూచించారు.

వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి.. మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా పంపిణీ జరగాలన్నారు. ఉచిత ఇసుక విధానంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో సెమీ మెకనైజ్డ్ ఇసుక రీచుల అనుమతులకు సంబంధించి ఎలాంటి అంశాలు పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో గనులు భూగర్భ శాఖ డిడి సూర్యచంద్రరావు, పొల్యూషన్ బోర్డ్ అధికారులు, పాల్గొన్నారు.

## ఎయిరిండియా విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్.. కారణం ఇదే

పల్లె వెలుగు జనవరి 03:- దుబాయ్ నుంచి వస్తున్న ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. భద్రతా కారణాల ద ృష్ట్యా కేరళలోని మలప్పురం జిల్లాలోని కరిపూర్ విమానాశ్రయంలో ల్యాండ్ చేశారు. విమానంలోని హైడ్రాలిక్ సిస్టమ్‌లో కొంత లోపం ఉందని పైలట్ తెలిపారు. ఆ తర్వాత ల్యాండ్ చేయాలని నిర?యం తీసుకున్నారు. ఎయిర్ ఇండియా విమానం ఐఎక్స్ 344 ఉదయం 8:30 గంటలకు కరిపూర్‌లో ల్యాండ్ అయింది. అంతకుముందు ఇక్కడి విమానాశ్రయం మొత్తంలో ఎమర్జెన్సీని ప్రకటించారు.





# విద్యతోనే ఉజ్వల భవిత

టీడీపీ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యారంగంలో విశేష సంస్కరణలు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డినెల్లూరు చీఫ్ బ్యూరో జనవరి 3 నంది పత్రిక విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు లిరేపటి నుంచి జూనియర్ కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభిస్తున్నట్లు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు బంగారు భవిష్యత్తు పొందాలని గిరిజన బిడ్డలు తప్పనిసరిగా బడికి వచ్చేలా ప్రతి ఒక్కరూ ప్రత్యేక ద ృష్టి పెట్టాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు శుక్రవారం నాయుడు దశరథరామిరెడ్డి 26వ వర్ధంతి సందఠరేగా నాయుడు నాగేశ్వరమ్మ వేదిక ట్రస్టు ద్వారా తోటపల్లి గూడూరు జెడ్పీ హైస్కూలులో విద్యార్థుకు ప్రోత్సాహక బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సందఠరేగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సోమిరెడ్డికి ఘనస్వాగతం పలికిన చిన్నారులు, ఉపాధ్యాయులు, ఎన్డీఆర్ కుటుంబసభ్యులు సోమిరెడ్డి కామెంట్ చేస్తూగత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించింది నాడు %--% నేడు పేరుతో కోట్లు ఖర్చుపెట్టినా స్కూళ్లలో నాడు లేదు..నేడు లేదు

తోటపల్లి గూడూరులోని సిద్ధవరపు నారాయణ రెడ్డి జెడ్పీ హైస్కూలుతో పాటు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెండింగ్ లో ఉన్న భవనాల నిర్మాణాలను పూర్తిచేస్తాం విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా అదనపు గదులు నిర్మిస్తాం విద్యాలయాల అభివ ృద్ధికి నాయుడు కేశవులు రెడ్డి గతంలో సహకారం



అందించారు...భవిష్యత్తులోనూ సాయం కొనసాగిస్తామనడం అభినందనీయం రేపటి నుంచి మంత్రి నారా లోకేష్ బాబు సారథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం కాబోతుంది విద్యాశాఖలో ప్రభుత్వం అనేక మార్పులు తీసుకురాబోతోంది గత ప్రభుత్వం చేసిన తప్పులన్నింటిని సరిదిద్ది విద్యారంగాన్ని గాడిలో పెట్టేందుకు లోకేస్ బాబు శ్రమిస్తున్నారు డ్రాపవుట్స్ లేకుండా ప్రతి బిడ్డ స్కూలుకు వచ్చే విధంగా తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు చూడాలి గిరిజన బిడ్డలు బడికి వచ్చేలా అందరూ శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను

# శ్రీశైలం లో లోకకల్యాణం ఘనంగాఊయల సేవ



**శ్రీశైలం. జనవరి 03 . పల్లె వెలుగు** :శ్రీశై లం లో ఘనంగాఊయల సేవ లోకకల్యాణం కోసం దేవస్థానం శుక్రవారం సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవను నిర్వహించారు.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర?మి, మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించ బడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.



# ఉపాధి పనులు కల్పించడంలో నిర్లక్ష్యాన్ని విడనాడండి



## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. జనవరి 03 . పల్లె వెలుగు** ):నంద్యాల జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద వేతనదారులకు పనులు కల్పించడంలో నిర్లక్ష్యాన్ని విడనాడాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఏపిడి,ఏపీఓలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కానారేన్స్ హాల్ నుండి వీడియో కానారేన్స్ ద్వారా ఉపాధి హామీ లక్ష్యాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి జనార్దన్ రావు, పశుసంవర్ధక శాఖ అధికారి గోవింద నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ కింద వేతనదారులకు పరులు కల్పించడంలో ఏపీడి, ఏపీవోలు నిర్లక్ష్యం చేస్తున్నారని పనితీరు మెరుగుపరుచుకుని నిర్దేశించిన పనుల్లో లక్ష్యాన్ని సాధించడంలో ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు. లేబర్ బడ్జెట్ కింద వేతన దారులకు వంద రోజులు పని దినాలు కల్పించడంలో పూర్తిగా వెనుకబడి ఉన్నారన్నారు. జిల్లాలో 2.3 లక్షల మంది వేతనదారులు ఉంటే కేవలం 3000 మందికి మాత్రమే వందరోజుల పని దినాలు కల్పించడం నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. జిల్లాలో 6.72 లక్షల హౌసింగ్ మ్యాన్డేస్ ఉన్నప్పటికీ పనులు కల్పించలేకపోయారని కలెక్టర్ అసంత ృప్తి వ్యక్తం చేశారు. అధ్వాన రీతిలో ప్రగతి చూపిన అధికారుల ఫైళ్ళ ను సర్క్యులేట్ చేయాలని డ్వామా



పీడీని కలెక్టర్ ఆదేశించారు. పనులు కల్పించే అవకాశాలు ఉన్నచోట కూడా పనులు కల్పించడంలో అశ్రద్ధ చేస్తున్నారన్నారు. లేబర్ బడ్జెట్, సరాసరి దినసరి వేతన కూలీ, గోకులం షెడ్లు తదితర అంశాలలో దిగువ స్థానంలో ప్రగతి ఉండడంపై సంబంధిత అధికారులను కలెక్టర్ ప్రశ్నిస్తూ నిర్దేశించిన పనులన్నింటినీ మార్చి 31 లోగా పూర్తిస్థాయిలో చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఆత్రేయపురం గ్రామ చెరువు పార్కు వద్ద "ఐ లవ్ ఆత్రేయపురం" ఎల్ ఈ డీ లైటింగ్ బోర్డును ఆవిష్కరించిన ఎమ్మెల్యే సత్యానందరావు





**విజయవాడ చీఫ్ బ్యూరో జనవరి 3 పల్లె వెలుగు** ఆత్రేయపురం గ్రామంలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద గల చెరువు గట్టు పార్కులో స్వర్గీయ మండపాక సింహాచలం (డ్రాయింగ్ మాష్టారు) జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన "ఐ లవ్ ఆత్రేయపురం" ఎల్ ఈ డీ లైటింగ్ బోర్డును కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆవిష్కరించారు. అనంతరం అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జ్యోతి ప్రజ్వలన చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ లైటింగ్ బోర్డును ఏర్పాటు చేసిన డ్రాయింగ్ మాష్టారు కుమారులు బాలాజీ,ప్రసాద్ మరియు వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.అలాగే సింహాచలం మాష్టారు చేసిన సేవలను కొనియాడారు.ఎమ్మెల్యే సత్యానందరావును డ్రాయింగ్ మాష్టారు కుటుంబ సభ్యులు దుశ్శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కరుటూరి నరసింహారావు,ముదునూరి వెంకటరాజు ( గబ్బర్ సింగ్ ),పి ఎస్ రాజు,చవల జగన్నాధం మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాల అకాడమీ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి



**నంద్యాల ప్రతినిధి. జనవరి 02 . పల్లె వెలుగు** నంద్యాల జిల్లాలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకోవడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మాధవీలత విచ్చేసి మాట్లాడుతూ ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు, స్త్రీల విద్యాభివ ృద్ధికి క ృషిచేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి, భారతీయ సంఘసంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి మరియు కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి సావిత్రిబాయి పూలే 1831 వ సంవత్సరం జనవరి 3 వ తేదీన జన్మించింది ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించి నూతన వ్యవస్థ కోసం ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేశారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మాధవీలత మరియు పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలే 194 వ జయంతిని

## -సావిత్రిబాయి పూలే ను మహిళలు, విద్యార్థినిలు ఆదర్శంగా తీసుకోవాలి



**నంద్యాల ప్రతినిధి. జనవరి 03 .పల్లె వెలుగు** :నంద్యాల పట్టణంలో ఉన్న నారాయణ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే 194 వ జయంతిని పూలమాలలతో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందఠరేగా డెమోక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్. రియాజ్,నారాయణ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ క్రిష? రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలో మాయా గాని అనే గ్రామంలో 18 31 జనవరి 3 న ఓ చిన్న సన్నకారు రైతు కుటుంబంలో జన్మించారు, సావిత్రిబాయి పూలే కి తన 9వ ఏట 12 ఏళ్ల జ్యోతి రావు పూలే కి ఇచ్చి 1840 లో వివాహం చేసుకున్నారు , జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి,విద్యావంతురాలైనదని,సావిత్రిబాయి పూలే అట్టడుగు వర్గాల మహిళలు చదువులకు సంపద వంటి సమస్త హక్కులకోసం, దేశంలో అప్పటి కట్టుబాట్లను, సాంప్రదాయాలను ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా 1848లో లో మొట్ట మొదటి పాఠశాలను ప్రారంభించారు,స్త్రీలకు విద్య అందించడానికి ఉపాధ్యాయురాలిగా వెళ్తున్న సమయంలో అనేక అవమానాలు ఎదురైనా కూడా పట్టించుకోకుండా స్త్రీల విద్య అభివ ృద్ధికి క ృషి చేసిందని, అంటరానితనం,కుల నిర్మూలన, కోసం పోరాడిన సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే భార్య సావిత్రిబాయి పూలే అని వారు కొనియాడారు,

ఈ కార్యక్రమంలో నారాయణ కళాశాలఅంజన్ రెడ్డి,చిన్ని, మరియు విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.



# సచ్చిదానంద స్వామీజీ ఆశీస్సులు అందుకున్న సీఎం చంద్రబాబు నాయుడు



**విజయవాడ చీఫ్ బ్యూరో జనవరి 3 పల్లె వెలుగు** విజయవాడ పటమటలోని దత్త పీఠాన్ని సీఎం చంద్రబాబు సందర్శించారు. ఈ సందఠరేగా సీఎం మాట్లాడుతూ.స్వామీజీని దర్శించుకోవడం నా అద ృష్టంగా భావిస్తున్నానని

సచ్చిదానంద స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు 2047నాటికి స్వరా?ంధ్ర సాధనే నా లక్ష్యం అన్నారు

ఉమ్మడి రాష్ట్రంలో విజన్-2020 ప్రకటిస్తే చాలా మంది తప్పుబట్టారు.

కానీ ఆ విజన్ ఫలితాలు ఇవాళ అందరికీ కనిపిస్తున్నాయన్నారు. ఇప్పుడు విజన్-2047గురించి ఆలోచిస్తున్నాని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

# భయపెడుతున్న కొత్త వైరస్.. లక్షణాలివే



**భారతదేశం పల్లె వెలుగు జనవరి03:-** చైనాలో విజ ృంభిస్తున్న %ఎవీూఎ%.. రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ మాదిరిగానే న్యుమోవిరిడే కుటుంబానికి చెందినది. ఇది సోకితే దగ్గు, జలుబు, జ్వరం, గొంతు నొప్పి, ఊపిరి ఆడకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. శ్వాసకోశ ఇనెక్షన్, న్యుమోనియా, బ్రాంకైటిస్, ఆస్తమా వంటి వాటికి దారితీసి రెస్పిరేటరీ వ్యవస్థను దెబ్బతీస్తుంది. వైరస్ తీవ్రత 3 నుంచి 6 రోజులు ఉంటుంది. అయితే దీని వ్యాప్తి మనదేశంలో ప్రస్తుతానికి లేదు.

# ప్రపంచ దేశాలు మెచ్చిన నేత మన్మోహన్ సింగ్





## -మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు

నంద్యాల ప్రతినిధి. జనవరి 03 .పల్లె వెలుగు ):ప్రపంచ దేశాలు మెచ్చిన నేత స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ ని పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య కొనియాడారు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ మన్మోహన్ సింగ్ సంతాప సభ పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏపీ సి సి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు మాట్లాడుతూ మాట్లాడుతూ దేశానికి నీతివంతమైన పాలన అందించిన వ్యక్తి మన్మోహన్ సింగని పాకిస్తాన్ మరియు భారతదేశం రెండు దేశాలు సంతాపదినాలు ప్రకటించాయని మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26న జన్మించారని ఆయన కేం బ్రిడ్జి నుంచి ఆర్థిక శాస్త్రంలో ట్రై పోస్, ఆక్స్ఫర్డ్ నుంచి ఎం. ఏ. డి. ఫి.ఎల్ 1962లో హెూనరీస్ కాసా నుండి డి.లీట్. 1982 నుంచి 85 వరకు ఆర్బిఐ గవర్నర్ గా, 1987లో పద్మ విభూషణ్ పురస్కారం గ్రహీతగా, 1991 నుండి 96 వరకు ఆర్థిక శాఖ మంత్రిగా 2004 నుండి 2014 వరకు భారత దేశ ప్రధాన మంత్రిగా ఎన్నో సాహసోపేత పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత మన్మోహన్ సింగ్ కి దక్కుతుందని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేద ప్రజలకు ఎంతో ఉపాధి కల్పించిందని, అలాగే సమాచార హక్కు చట్టం తీసుకు వచ్చిన ఘనత మన్మోహన్ సింగ్ దని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య మాట్లాడుతూ సోనియా గాంధీ ప్రధాని పదవిని తిరస్కరించినప్పుడు వెంటనే గుర్తుకు వచ్చిన పేరు మన్మోహన్ సింగ్ పేరు అని ఆయన ప్రధానిగా పది సంవత్సరములు పనిచేశారని రోజు 18 గంటలు పని చేసేవారని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం సేవ దళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్ మాట్లాడుతూ దేశం గొప్ప వ్యక్తిని కోల్పోయిందని, దేశ ప్రజల తలరాతలు మార్చిన వ్యక్తి మన్మోహన్ సింగ్ ని ప్రపంచ బ్యాంకు అప్పు ఇవ్వకపోతే 42 టన్నుల బంగారాన్ని తాకట్టు పెట్టి అప్పు తెచ్చారని అప్పుల్లో ఉన్న దేశాన్ని, అప్పులు ఇచ్చే దేశంగా తీర్చిదిద్దిన ఘనత మన్మోహన్ సింగ్ దని ఆయన హయాంలో కస్తూరిబా, మోడల్ స్కూల్ ప్రతి మండలంలో స్థాపించబడ్డాయని తోపుడుబండ్ల వ్యాపారస్తులకు ఎక్కడైనా అమ్ముకునే వీలు కల్పించిన ఘనత మన్మోహన్ సింగ్ దని ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు మన్మోహన్ సింగ్ ని దేశం, దేశ ప్రజలు సుఖంగా ఉండాలని కోరుకునే వ్యక్తి డాక్టర్ మన్మోహన్ సింగ్ ని ఆయన సేవలను కొనియాడారు. ముందుగా మన్మోహన్ సింగ్ చిత్రపటమునకు పూలమాలలు వేసి రెండు నిమిషములు మౌనం పాటించిన అనంతరం సంతాప సభలో వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, సేవల రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్, సీనియర్ నాయకులు ఎస్ వై డి ప్రసాద్ , ఆహమ్మద్ ఖాన్, శ్రీశైలం నియోజకవర్గం కోఆర్డినేటర్ జజ్జర రవిబాబు, బండి ఆత్మకూరు మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు పబ్బతి అబ్రహం, సలాం, ఆనందరావు నరసింహులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మేరీనా బీచ్ లో గల్లంతై ప్రత్యేక గాలింపు బృందాలకు లభ్యమైన సాయి సంతోష్ రెడ్డి మృతదేహం

### మేరీనా బీచ్ లో గల్లంతైన సాయి సంతోష్ రెడ్డి మృతదేహం లభ్యం
### -ప్రత్యేక చొరవ చూపిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి
### మృతుడి బంధువుల కృతజ్ఞతలు



నంద్యాల ప్రతినిధి. జనవరి 03 .పల్లె వెలుగు :తమిళనాడు రాష్ట్రం చెన్నై నగరంలోని మేరీనా బీచ్ లో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఈ నెల 1 వ తేదీన గల్లంతైన విద్యార్థి సాయి సంతోష్ రెడ్డి మ ృత దేహాన్ని శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో ప్రత్యేక గాలింపు బ ృందాలు గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించారు.సవిత యూనివర్శటిలో బి ఈ మొదటి సంవత్సరం చదువుతున్న సాయి సంతోష్ రెడ్డి (18) బిఈ మొదటి సంవ త్సరం చదువుతూ నూతన సంవత్సర 2025 జనవరి 1న స్నేహితులతో కలిసి సముద్రం లొకేషన్‌ను సందర్శిస్తుండగా మెరీనా బీచ్ నీటిలో మునిగిపోయారని మ ృతుడి తండ్రి వెంగళరెడ్డి, బాబాయ్ పక్కిరెడ్డిలు శుక్రవారం చెప్పారు.మ ృతదేహాన్ని గుర్తించేందుకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక చొరవ తీసుకొని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ద ృష్టికి తీసుకెళ్లడంతో సిటీ పోలీసులు (డి6 అన్నా స్క్వేర్ పోలీస్ స్టేషన్) పోలీసులు తమ సామర్థ్యాల మేరకు వెళ్లగా , నేవీ, కోస్ట్ గార్డ్ కూడా పాల్గొని మ ృత దేహం కనుగొన్నారని వారు వివరించారు. మా బాబు మ ృతదేహం లభించేందుకు క ృషి చేసిన మా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ లకు వారు క ృతజ్ఞతలు తెలిపారు.

## అశ్లీల నృత్యాలు కేసులో 13మంది అరెస్ట్



మండపేట ప్రతినిధి జనవరి 3 పల్లె వెలుగు మండపేట అశ్లీల న ృత్య ప్రదర్శన కేసులో పదమూడు మందిని అరెస్టు చేసినట్లు మండపేట ఇన్చార్జి టౌన్ సీఐ పి. దొర రాజు తెలిపారు. మండపేట టౌన్ పోలీస్ స్టేషన్ లో టౌన్ ఎస్.ఐ హరికోటి శాస్త్రి తో కలిసి శుక్రవారం రాత్రి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గత నెల 31న రాత్రి 11 గంటల సమయంలో గొల్లపుంత రోడ్డు లోని ఆర్.ఆర్ ఓం సిటీ లేఔట్ లో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఈ అశ్లీల న ృత్య ప్రదర్శన నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఈ నెల 2న తమకు అందిన విశ్వసనీయ సమాచారం, వీడియో లు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు సాగించినట్లు చెప్పారు. ఈ కేసులో ఇప్పటివరకు వేల్పుల ముత్తు, దొమ్మేటి శంకర్రావు, తోట వీర వెంకట సత్యనారాయణ, కొప్పిశెట్టి కిరణ్ కుమార్, నాగల దుర్గారావు, కొత్తపల్లి కళ్యాణ్ కుమార్, పెనుమర్తి విజయ సత్య ఆనంద చౌదరి, మెర్ల వేంకటేశ్వరరావు, చెల్లి మురళీ బాబు, యర్రంశెట్టి సర్వేశ్ లను అరెస్టు చేయడం జరిగిందన్నారు. అలాగే మరో ముగ్గురు హిజ్రాలను సైతం అరెస్టు చేసినట్లు చెప్పారు. వీరందరినీ ఇప్పుడు కోర్టు కు తరలిస్తామన్నారు. ఇంకా ఈ కేసులో కొమ్ము రాంబాబు, పాలచర్ల శ్రీ హరి లను అరెస్టు చేయాల్సి వుందన్నారు. అదే విధంగా దర్యాప్తులో భాగంగా మరికొంతమందినీ గుర్తించే అవకాశం వుందన్నారు. సభ్య సమాజం తలదించుకునే ఇటువంటి సంఘటనలను పోలీసు శాఖ ఎంత మాత్రం సహించదన్నారు. ఇటువంటి ఘటనలు పునరావ ృతం కాకూడదనే సుమోటో గా కేసును స్వీకరించి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. ఇటువంటి ఘటనలకు ఎవరు పాల్పడినా చర్యలు కఠినంగా వుంటాయని సీఐ దొర రాజు హెచ్చరించారు.ఖ

## సావిత్రిబాయి పూలేకి సీఎం ఘన నివాళి



హైదరాబాద్ పల్లె వెలుగు జనవరి 03:- :సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందరరేగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయురాలి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు.

ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎంపీ పోరిక బలరాం నాయక్ , ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి , అనిరుధ్ రెడ్డి పాటు పలువురు నేతలు సావిత్రీ బాయి చిత్రపటానికి నివాళులు అర్పించారు. సావిత్రిబాయి పూలే గారి జయంతిని 'మహిళా ఉపాధ్యాయ దినోత్సవం'గా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్నది.

## చైనాలో కొత్త వైరస్ కలకలం..
## భారీగా ఆసుపత్రులకి చేరుతున్న ప్రజలు..అసలేంటి ఈ వైరస్..!!

పల్లె వెలుగు జనవరి 03:-బిచైనా కొత్త వైరస్: కోవిడ్ భయాలు ఇంకా పూర్తిగా తొలగకముందే, చైనాలో మరో కొత్త వైరస్ కలకలం రేపుతోంది. అదే హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ (%ఎవీూం%). కరోనాతో సతమతమైన డ్రాగన్ కంట్రీ, ఇప్పుడు ఈ కొత్త వైరస్‌తో భయపడుతోంది.ఆసుపత్రులు కిక్కిరిసిపోవడం, శ్మశాన వాటికల వద్ద రద్దీ పెరగడం ఆందోళన కలిగిస్తోంది. 2001లో కనుగొన్న ఈ వైరస్, అన్ని వయసుల వారికీ సోకుతుంది, కానీ పిల్లలు, వ ృద్ధులు, బలహీన రోగనిరోధక శక్తి కలిగిన వారికి మాత్రం చాలా ప్రమాదకరం. మరి ఇది కోవిడ్ మాదిరిగా మరో మహమ్మారిలా మారుతుందా? దీని లక్షణాలు, నివారణ చర్యలు, ఇతర వివరాలన్నీ తెలుసుకుందాం. లక్షణాలు సోకితే జలుబు, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, జ్వరం వంటి సాధారణ లక్షణాలు కనిపిస్తాయి. కొన్నిసార్లు బ్రాంకైటిస్ లేదా న్యుమోనియా కూడా వచ్చే అవకాశం ఉంది. ఇది ఒకరి నుంచి మరొకరికి చాలా సులభంగా వ్యాప్తి చెందుతుంది. ఇన్ఫెక్షన్ సోకిన వ్యక్తి దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు వెలువడే తుంపర్ల ద్వారా వైరస్ గాలిలో కలిసి ఇతరులకు వ్యాపిస్తుంది. అంతేకాదు, వైరస్ ఉన్న వస్తువులను తాకి, ఆ చేతులతో ముక్కు, నోరు, కళ్లను తాకినా వైరస్ సోకే ప్రమాదం ఉంది. ముఖ్యంగా చలికాలంలో ఈ వైరస్ ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది.

**జాగ్రత్తలు**

ఈ %ఎవీూం% రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ (%=ూం%) కుటుంబానికి చెందినది. %ఎవీూం%కి ప్రత్యేక చికిత్స లేదు. లక్షణాలను బట్టి డాక్టర్లు ట్రీట్‌మెంట్ చేస్తారు. కాబట్టి, వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. తరచుగా చేతులు కడుక్కోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, జలుబు, దగ్గు ఉన్నవారికి దూరంగా ఉండటం తప్పనిసరి. మాస్కులు ధరించడం, రోగనిరోధక శక్తిని పెంచుకోవడం ద్వారా కూడా ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. పిల్లలకు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం అవసరం. ఒకవేళ మీకు లేదా మీ కుటుంబ సభ్యులకు జలుబు, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే, ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.

**హెచ్ ఎం పి వి ప్రమాదాలు**

హెచ్ ఎం పి వి లక్షణాలు సాధారణ జలుబు, ఫ్లూ వంటి ఇతర శ్వాసకోశ సంబంధిత వ్యాధుల్లాగే ఉంటాయని చెబుతున్నారు. కానీ టెస్ట్ రిపోర్ట్స్ ప్రకారం, హెచ్ ఎం పి వికారణంగా ఆకస్మిక మరణాలు పెరుగుతున్నట్లు గుర్తించారు. ముఖ్యంగా 40 నుంచి 80 ఏళ్ల వారిలో ఈ ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది.

**ఆసుపత్రులపై తీవ్ర ఒత్తిడి**

సోషల్ మీడియాలో పోస్టుల ప్రకారం, చైనాలో ఇప్పుడు ఒకేసారి అనేక వైరస్‌లు విజ ృంభిస్తున్నాయి. ఇన్ఫ్లుఎంజా %ూ%, ,హెచ్ ఎం పి విమైకోప్లాస్మా న్యుమోనియా, కోవిడ్-19 వంటి వైరస్‌లు ఒకేసారి వ్యాప్తి చెందడంతో ఆసుపత్రులు, శ్మశాన వాటికలు రోగుల తాకిడిని తట్టుకోలేకపోతున్నాయి. పిల్లల ఆసుపత్రుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. న్యుమోనియా కేసులు, ముఖ్యంగా "వైట్ లంగ్" కేసులు విపరీతంగా పెరగడంతో ఆసుపత్రులు కిక్కిరిసిపోతున్నాయి.

లి పిల్లలపైహెచ్ ఎం పి వి పంజా

14 ఏళ్లలోపు పిల్లలు ఈ వైరస్ బారిన పడుతుండటం మరింత కలవరపెడుతోంది. చైనా %జణజ% నివేదికల ప్రకారం, ఈ వైరస్ వేగంగా



వ్యాప్తి చెందుతోంది. డాక్టర్ లి టోంగ్‌జెంగ్ చెప్పినట్లు, %ఎవీూం% తుంపర్లు, ప్రత్యక్ష స్పర్శ, కలుషిత ఉపరితలాల ద్వారా వ్యాప్తి చెందుతుంది. వైరస్ సోకిన 3-5 రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి. వైరస్ ఉన్న వస్తువులను తాకి, ఆ చేతులతో ముక్కు, నోరు, కళ్లను తాకినా వైరస్ సోకే ప్రమాదం ఉంది. పిల్లలు ఒకరికొకరు దగ్గరగా ఉండటం వల్ల వైరస్ త్వరగా వ్యాప్తి చెందే అవకాశం ఉంది.

**భయపడాలా?**

వేగంగా వ్యాప్తి చెందుతున్నా, దీనికి ప్రత్యేక మందులు లేవు. ఇది సాధారణ జలుబు లాంటిదే. అందుకే, సొంత వైద్యం వద్దు. డాక్టర్ సలహా లేకుండా యాంటీవైరల్స్ వాడొద్దు. జ్వరం, ఒళ్లు నొప్పులకు పారాసిటమాల్ వాడొచ్చు. దగ్గు, జలుబుకు సాధారణ మందులు పనిచేస్తాయి. కానీ, లక్షణాలు తీవ్రంగా ఉంటే మాత్రం డాక్టర్‌ని కలవడం తప్పనిసరి. భయపడాల్సిన పనిలేదు, కానీ జాగ్రత్తగా ఉండటం ముఖ్యం.

**చైనా నుంచి ప్రపంచానికి..** మొదట చైనాలో కనిపించినా, ఇప్పుడు ప్రపంచమంతా వ్యాపించింది. ఇది ఒక గ్లోబల్ ముప్పు. అందుకే, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, చేతులు కడుక్కోవడం, మాస్కులు ధరించడం చాలా ముఖ్యం

## నదుల అనుసంధానంపై ప్రజాసంఘాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలి

### -జి సోమన్న జిల్లా ప్రధాన కార్యదర్శి

నంద్యాల ప్రతినిధి. జనవరి 03 . పల్లె వెలుగు :క ృషా? జలాల సద్వినియోగానికి ప్రాజెక్టుల అసంపూర? మౌలిక నిర్మాణాలను పూర్తి చెయ్యడానికి అంత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలి.జలసంరక్షతో వెనుకబడిన ప్రాంతాల అభివ ృద్ధికి ప్రత్యేక పర్యావరణ పరిరక్షణ కమీషన్ ఏర్పాటు చేయాలని అంధ్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న అన్నారు.గోదావరి జలాలను క ృషా? నదికి మళ్ళించి నదుల అనుసంధానం ద్వారా ప్రతి ఎకరాకు నీరందించాలన్న ముఖ్యమంత్రి ప్రకటనను ఆహ్వానిస్తూ సాగునీటి రంగ అభివ ృద్ధిపై మాట్లాడుతూ గోదావరి నదీ జలాలను పోలవరం కుడి ప్రధాన కాలువ ద్వారా క ృషా? నదికి, అక్కడి నుంచి వైకుంఠపురం బ్యారేజికి మళ్ళించడం ద్వారా ప్రతి ఎకరాకు నీరందించాలన్న ముఖ్యమంత్రి సంకల్పాన్ని స్వాగ తీస్తున్నామన్నారు .815 టీఎంసీ లకు పైగా క ృషా? జలాలు సముద్రంలో చేరుతున్నాయని అసంపూర?ంగా ఉన్న సాగునీటి నిర్మాణాలను అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి పూర్తిచేసి హక్కుగా ఉన్న క ృషా? జలాలను వినియోగించుకునే పరిస్థితిని కల్పించాలని కోరారు.క ృషా? జలాల నీటి లభ్యత వున్నప్పటికీ రాష్ట్ర విభజన చట్టంలో అనుమతించిన తెలుగుగంగ, గాలేరు - నగరి, హంద్రీ - నీవా, వెలుగొండ ప్రాజెక్టుల మౌలిక నిర్మాణాలు అసంపూర్తిగా ఉండటం వలన మరియు శ్రీశైలం రిజర్వాయర్ విధివిధానాలను సక్రమంగా అమలు పరచకపోవడం వల్ల ఆయకట్టుకు నీరందని పరిస్థితిపై ద ృష్టి కేంద్రీకరించాలని కోరారు.నాగార్జున సాగర్ దిగువ నుండి ప్రకాశం బ్యారేజి వరకు క ృషా? డెల్టాకు చట్టబద్దంగా లభించే 101 టీఎంసీ ల నీటిని క ృషా?



డెల్టా వినియోగించుకోకపోవడం వలన ఒకవైపు ఈ జలాలు వ ృధాగా సముద్రం పాలవుతుంటే మరొకవైపు ఇదే క ృషా? డెల్టా పరిరక్షణ కోసం శ్రీశైలం ప్రాజెక్టు నుండి నీటిని తరలించడం వలన శ్రీశైలం రిజర్వాయర్ పై ఒత్తిడి పెరగడంతో నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల ఆయకట్టుకు సాగునీరు లభించడంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వీటిని అధిగమించాల్సిన అవసరం ఉందన్నారు.దుమ్ముగూడెం - నాగార్జునసాగర్ టైల్పాండ్ ద్వారా గోదావరి జలాలను సాగర్ ఆయకట్టుకు అందించేలాగా రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్నప్పటికీ, దానికి బదులుగా పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను క ృషా? నదికి మళ్ళించే కార్యక్రమం చేపడుతున్న ప్రభుత్వం, గోదావరి జలాలను నాగార్జునసాగర్ లో నిలువ ఉంచి సాగర్ ఆయకట్టుకు నీరు అందించాలని తద్వారా శ్రీశైలం రిజర్వాయర్ ను పూర్తిగా వెనుకబడిన ప్రాంతాలైన ప్రకాశం, నెల్లూరు జిల్లాల వినియోగించేలాగా ప్రణాళిక చేపట్టాలని కోరారు. రాయలసీమలో సాంప్రదాయక సాగునీటి వనరులైన చెరువుల పరిరక్షణ చేపడుతూనే పెన్నా, దాని ఉపనదుల పునరుజ్జీవం కోసం పర్యావరణ పరిరక్షణ కమీషన్ ఏర్పాటు చేయాలి.ప్రతి ఎకరాకు నీరు అందించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివ ృద్ధి సాధించి, సంపద స ృష్టించే దిశగా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టే దశలో ప్రజా సంఘాల సూచనలు, అభిప్రాయాలను వెల్లడించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పునరాలోచినచేయాలని అన్నారు.